దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 258 | ది. 21-12-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 258 | Date : 21-12-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |

# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

- రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా? ● ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం ● ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి ● వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి ●అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు







**అనకాపల్లి జిల్లా, తాళ్లపాలెం, డిసెంబర్ 20 (వార్తాప్రభ) :**రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు...ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయి నా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమం లో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసి డర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు..** ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ..** 'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## నాకన్నీ గుర్తున్నాయి.. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తెలుసు.. - లోకేశ్ హాట్ కామెంట్స్



**కాకినాడ, డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాట్ కామెంట్స్ చేశారు. తన తల్లిని అవమానించారు, తన తండ్రిని అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. తనకు అన్నీ గుర్తున్నాయన్న లోకేశ్.. ఎవరికి ఎప్పుడు ముహూర్తం తెలుసుని వార్నింగ్ ఇచ్చారు. 'తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఉండొద్దన్నారు. కొంతమంది పార్టీని వీడినప్పుడు కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. కానీ, కార్యకర్తలు చూపించారు తెలుగు దేశం పార్టీ అనేది రాబోయే వందేళ్లు ఈ భూమ్మీద ఉంటుందని. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. రాష్ట్రంలో ఒక సైకో ఉన్నాడు. ఎంత మంచి సినిమా అయినా ఒక చిన్న విలన్ ఉంటాడు. నువ్వు మా నాయకుడిని అరెస్ట్ చేసి ఇదే రాజమండ్రి జైల్లో 53 రోజులు బంధించి ఏం సాధించావు? నువ్వు అరెస్ట్ చేస్తే మేము భయపడాలా? ఎర్ర బుక్కులో ఇంకా చాలా పేజీలు ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసురా భయ్' అని కార్యకర్తల సమావేశంలో నారా లోకేశ్ అన్నారు.

## చిన్న ఆలోచనలు... అభివృద్ధికి మార్గాలు

- త్వరలోనే 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు ●రాష్ట్ర వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో సీఎం ముఖాముఖి ●పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ చొరవను అభినందించిన సీఎం





**అనకాపల్లి/తాళ్లపాలెం,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :**చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని శనివారం సీఎం ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యా ర్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుది ద్దుకున్న ఈ కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. డబ్బులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలతో మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. తల్లితండ్రులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులపైనే ఆశలు పెట్టుకుంది. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. విద్యార్థులు నాలెడ్జి ఎకానమీలో భాగం కావాలి. మంచి ఉపాధి, ఉద్యోగాల్లో విద్యార్థులంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కొన్ని ఆలోచనలు అందరిలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయి. అలాంటి కార్యక్రమమే ముస్తాబు. అందుకే దీన్ని అన్ని చోట్ల అమలు చేయాలని నిర్ణయించాం."అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE II ADDL. CIVIL JUDGE, (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.P. No : 13/2025
BETWEEN :
BATTINA VIJAYA LAKSHMI ... PETITIONER
AND
1). NATTA RAMANI
2). KONERU KISHORE BABU
3). KONERU ASRITHA ... RESPONDENTS
Both the Respondents 2 & 3 are Residing at Flat No. 302, Door No. 74-13/1-15D/2F, Grace Castle, Near Ramalayam, Behind RR Chicken Centre, New RTC Colony, Patamata, Vijayawada, N.T.R. District.
పై నంబరు క్రెడిటర్ I.P. ని పిటిషనర్, 1, 2, 3 రెస్పాండెంట్లపై దాఖలు చేస్తూ, 1వ రెస్పాండెంట్, 2వ మరియు 3వ రెస్పాండెంట్స్ పేరిట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పటమట, విజయవాడలో 13-12-2024వ తేదీన సదరు పిటీషన్ ఆస్తికి సంబంధించి రిజిస్టర్ చేసిన డాక్యుమెంట్ No : 27763/2024 ను రద్దు చేయవలసిందిగా, 1వ రెస్పాండెంట్‌ను ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని మరియు ఇతర పరిహారములు కోరడమైనది. అందుచేత పై I.P. లో 2వ మరియు 3వ రెస్పాండెంట్స్‌కు నోటీసుల నిమిత్తం 07-01-2026వ తేదీనకు శ్రీ కోర్టు వారు వాయిదాగా వేసి ఉన్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు 2వ మరియు 3వ రెస్పాండెంట్స్ స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 07-01-2026
(BY COURT ORDER)
S.R. PRABHAKAR
ADVOCATE
PLOT NO 4, FILM COLONY
VIJAYAWADA 520 008
Mob : 63098 56137
19-12-2025

In the Court of the Hon'ble VII Additional Senior Civil Judge At Vijayawada
O.S.No. 10/2025
Between :-
Devathi Ranjith Kumar, ... Petitioner/Plaintiff
And
Kaza Nazeemuddin And Others ... Respondents/D1 to D3
To
1). Kaza Nazeemuddin, S/o. Abdul Zabbar by its G.P.A. Holder Nagisetty Narendra Kumar, ii). Chalavadhi Narasimha, D.No. 39-3-38, Masjid Street, Labbipet, Vijayawada, N.T.R. (Dist.).
2). Nagisetty Narendra Kumar, S/o. Arjuna Rao, D.No. 101, Sri Satya Sai Street, Kottu Vari Street, Ramavarapadu (V), Vijayawada, N.T.R. (Dist.)
3). Chalavadhi Narasimha Rao, S/o. Chidamba Rao, D.No. 48-11-104, Opp. Water Plant, Kadiyala Rama Krishna Rao Road, Ist Lane, Currency Nagar, Vijayawada,N.T.R. (Dist.)
పై నెంబరు పిటిషన్/దావాలో 1, 2, 3 రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది. 30-12-2025 ఉదయం గం. 10-30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పై పిటిషన్/దావా మీ పరోక్షముగా తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
GOTTAM VINOD KUMAR
Advocate
Gandhi Nagar, Vijayawada-3.
20-12-2025

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో
- వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు ● టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

**ఖమ్మం,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**త్వరలో అక్రిడిటేషన్ కార్డులు..** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (GO) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

**ఇళ్ల స్థలాలపై స్పష్టత..** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఎన్నో వ్యాధులు తగ్గాయి

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరికి దిన చర్యలో భాగం కావాలి ● పంచాయతీ సెక్రటరీ పై మండిపడ్డ మంత్రివర్యులు ● పరిసరాల పరిశుభ్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి





**నూజివీడు,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** , కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. గ్రామంలో శానిటేషన్ పై సెక్రటరి పై మండిపడ్డ మంత్రి.స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా గ్రామంలో ప్రతిజ్ఞ చేయించిన రాష్ట్ర మంత్రివర్యులు పార్థసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. ప్రజలంతా శుభ్రం పాటించకపోవడం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు. రూ.30 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై,అవగహన, తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని, మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిరణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అజాగ్రత్తగా ఉండక శుభ్రం పాటిస్తే జబ్బులన్నీ మాయం అన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రత పై గతంలో కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు తద్వారా వీధుల శుభ్రం చేస్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి యోగక్షేమాలు కనుగొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ భద్రు,మండల అభివృద్ధి అధికారి, పార్టీ అధ్యక్షులు వాసు, నాని, ఆది, రాము, కిషోర్, ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రముఖులు ,తదితరులు పాల్గొన్నారు.

## సాసా ప్రోగ్రాం నందు మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు అధికారులు



**విస్సన్నపేట,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సాసా ప్రోగ్రాం ద్వారా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, గ్రామపంచాయతీ ఈవో హరికృష్ణ కుమార్, ఆర్ ఐ సుజాత, ఏపిఎం జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే ప్రారంభమైన జగన్ పుట్టినరోజు సంబరాలు



**తిరువూరు,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఒకరోజు ముందుగానే సంబరాలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో భారీ రక్తదాన శిబిరం రక్తదాన శిబిరానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల విద్యార్థులు భారీగా పాల్గొని రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోండి




**కోడూరు,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** డిసెంబర్ 21 (అనగా రేపు) జరుగు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని రాణి సంయుక్త కోరారు. శనివారం కోడూరు పిహెచ్సి వైద్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. పి.హెచ్.సి పరిధిలో 21 బూత్ ల ద్వారా బస్టాండ్ ,గ్రామపంచాయతీ తదితర ప్రాంతాలలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పల్స్ పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ వద్ద నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ మస్తాన్ రావు ,పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్బరాయుడు యాదవ్ కు సన్మానం..

**కడప,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గా నియమితులైన చిట్టి బోయిన సుబ్బారాయుడు యాదవ్ కు ఘన సన్మానం జరిగింది. శని వారం ఉదయం11గంటలకు కడప నగరంలోని బి.సి. భవన్ యందు జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని యాదవులు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడిన రాష్ట్ర సివిల్ సప్లైయి డైరెక్టర్, చిట్టి బోయిన సుబ్బారాయుడు యాదవ్, మరియు తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలైన పార్వతిని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్) సలహామండలి సభ్యురాలినిగా నియమించడం పట్ల జిల్లాలోని యాదవులందరు హర్షం వెలుబుచ్చారు. ఈసందర్భంగా రాష్ట్ర యాదవ నాయకులైన గంగయ్య యాదవ్, అధ్వర్యంలో జిల్లాలోని యాదవు లంద్దరు వారి ఇరువురిని ఘనంగా శాలువాలు,గజపూలమాలలతో సన్మానించారు. రాష్ట్ర యాదవ నాయకులైన గంగయ్య యాదవ్, మరియు సీనియర్ పాత్రికేయులు జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి రాజారెడ్డి లు ఇరువురు మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి, సంక్షేమం, జిల్లా యాదవ్ భవనం ఏర్పాటుకు కృషి చేయాల్సింనదిగా వారిని కోరడమైనది.సన్మాన గ్రహితులైన చిట్టి బోయిన సుబ్బారాయుడు యాదవ్ ,పార్వతి లు మాట్లాడుతూ తప్పకుండా పేదలైన యాదవులకు తప్పకుండా తమ సహాయ సహకారాలను అందిస్తామన్నారు.ఈ పదవులకు ఎంపిక చేసిన కడప



ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయానికి ఎనలేని కృషి చేయడం పట్ల కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఈ పదవుల్లో నియమించడం జరిగిందన్నారు.వారికి తమ ప్రత్యేక దన్యవాదాలు తెలుపుకోనుచున్నాం అని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో యాదవ నాయకులైన అన్నయ్య యాదవ్, గంగయ్య యాదవ్, నాగమల్లయ్య యాదవ్,యల్లయ్య యాదవ్,ఓబులేష్ యాదవ్, మద్దిలేటి యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## పెడన నియోజకవర్గం లో రూ.9.37 కోట్లతో రోడ్ల అభివృద్ధి - ఎమ్మెల్యే కాగిత



**పెడన,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో 9.37 కోట్ల రూపాయలు తో రోడ్లను అభివృద్ధి పరు-స్తున్నట్లు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వార్తప్రభ ప్రతినిధి కి తెలిపారు. బంటుమిల్లి కృత్తివెన్ను పెడన గూడూరు మండలాలకు సంబంధించి ప్రధానంగా ఆరు రోడ్లను అభివృద్ధి పరుస్తున్నట్లుగా కాగిత తెలిపారు. పెడన మండలంలో పిబీజీ రోడ్డు నుంచి కాకర్లమూడి వరకు 2.09 కోట్లు ఎం ఈ రోడ్డు నుంచి కొంకేపూడి - ఈదుమూడి వరకు 2.04 కోట్లు కృత్తివెన్ను మండలంలో బి ఎల్ రోడ్డు నుంచి చెరుకుమిల్లి వరకు 82 లక్షలు గూడూరు మండలంలో బి ఎస్ ఎన్ ఎం నుంచి గూడూరు - కోకనారాయణ పాలెం వరకు 1.33 కోట్లు రాయవరం -పోలవరం వరకు 99 లక్షలు బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి - నరసప్ప చెరువు రోడ్డుకు 2.10 కోట్లు మంజూరుయినట్టు ఎంఎల్ ఎ తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై ప్రచారం

### 3050 కోట్ల పనుల పైన ఇంటింటా పితాని ప్రచారం



**కాకినాడ రూరల్,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** స్వచ్ఛ్ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమం భాగంగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బందితో కూటమి సభ్యులతో రవీంద్ర నగర్ లో ఇంటింటికి వెళ్లి స్థానికులకు వారి ఇంటి పరిసరాలు పరిశుభ్రతపై తడి చెత్త పొడి చెత్త విడదీసి ఇంటింటికి వచ్చే పంచాయతీ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రచార నిర్వహించారు. జేజేఎం వాటర్ గ్రిడ్ పథకానికి అమరజీవి జలధారగా నామకరణం చేసి ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండు ప్రాజెక్టులు, 23 జిల్లాలలో సుమారు 68 లక్షల కుటుంబాలకు మంచినీటి సరఫరా నిమిత్తం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో 1400 కోట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో 1650 కోట్లు.. మొత్తం ఈ రెండు ప్రాజెక్టులు విలువ 3050 కోట్లుతో పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిలో శనివారం శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) మరియు కూటమి సభ్యులు తరపున తూరంగి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ ఎంపిటిసిలు పితాని వెంకటరాము, వాసంశెట్టి త్రిమూర్తులు, తెలుగుదేశం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జక్కి అప్పన్న, బొడ్డు దేవరాజు, గరికిన పెద్దరాజు, బొజ్జ సాంబ, నల్లల రమణ, గంగాధర్, వీరబాబు జక్కి, సుబ్రహ్మణ్యం, పంచాయతీ సిబ్బంది, పీహెచ్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికడదాం..... తాళ్లపాలెం లో అవగాహనా సదస్సు



**పెడన,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** తాళ్లపాలెం సెక్టార్ లోని తాళ్లపాలెం హైస్కూల్ లో శనివారం నాడు బాల్య వివాహాలను అరికట్టి సమ సమాజాన్ని నిర్మిద్దామని పలువురు అన్నారు. బాల్య వివాహ రహిత రాష్ట్రం కోసం వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు.గత నెల 27 నుంచి రానున్న 2026 మార్చి 8 వరకు ఈ కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టింది.ఇందులో భాగంగానే సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే 1098,181100,112 నంబర్లకు ఫోన్ చేయాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి కృష్ణకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోష్ణా దేవి అంగన్వాడీ కార్యకర్తలు పేపేటి ఉమాసుశీల విశ్వనాధపల్లి నిర్మలారాణి పీతల లక్ష్మీ కిషోర బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

## అంతర్గత సమస్యలు టీ కప్పులో తుఫాను వంటివి

### -పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష

**విస్సన్నపేట,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి కార్యాలయాన్ని సందర్శించిన పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మీడియా సమావేశంలో మాట్లాడారు. అంతర్గత సమస్యలు ఏమి ఉన్న అవి టీ కప్పులో తుఫాను వంటివేనని మనందరి లక్ష్యం చంద్రన్న ఆశయాలను సమిష్టిగా ముందుకు తీసుకు వెళ్ళటమేనని గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో జరగని అభివృద్ధి 18 నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనలో జరిగిందన్నారు. రిజినరీ కి బ్రాండ్ అంబాసిడర్ అయిన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ విజయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ బీసీ నాయకులు దాయక వెంకట




నారాయణ దళిత నాయకులు రాజశేఖర్ రంగారావు, చెరువు కమిటీ అధ్యక్షులు ధమాలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా పని చెయ్యాలి



**కోడూరు,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** పరిసరాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా గ్రామపంచాయతీ సిబ్బంది పని చేయాలని కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి పి మల్లికార్జునరావు తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీకి సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామ ప్రజలు తడి చెత్తను పొడి చెత్తను, గ్రామపంచాయతీ వాహనాలలో విడివిడిగా వేయాలని, ఇళ్ల పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాటం..ఎందుకో తెలుసా... ఓ మనిషీ

# జోహార్ దుగ్గిరాల ప్రభాకర్...

## కనిపించని శత్రువుతో నీ యుద్ధం ముగిసిందా!

మన కోసం మనకు తెలియకుండా మన వెనుక గట్టిగా నిలబడే మిత్రుల గురించి విన్నప్పుడు ఆశ్చర్యానందం కలుగుతుంది. దుగ్గిరాల ప్రభాకర్ అలాంటి ధీశాలి. నాకు ఆయన రాజకీయ నాయకునిగా పరిచయం. గుడివాడ ముదినేపల్లి రాజకీయాలు మంచి చమత్కారంగా ఉండేవి. గుడివాడ నియోజకవర్గంలో ఒక పార్టీ అభిమానులు.. ముదినేపల్లి నియోజకవర్గంలో మళ్ళీ వారే మరో వైరి పార్టీకి దోస్తులు. అదేమిటి? అంటే...అది అంతే. ఇప్పటిలా కాకుండా ముదినేపల్లి నియోజకవర్గంలో గుడ్లవల్లేరు, ముదినేపల్లి, మండవల్లి, నందివాడ మండలాలు ఉండేవని గుర్తు. అలాగే గుడివాడ నియోజకవర్గంలో గుడివాడ, పామర్రు, పెదపారుపూడి, గుడివాడ టౌన్ ఉండేవి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన రోజుల్లో ఆయన జన్మస్థలం నిమ్మకూరు పామర్రు మండలం లో ఉండేది.

అందుకే ఆయన గుడివాడ నియోజకవర్గం క్యాండిడేట్ అయ్యారు. ఇక కాంగ్రెస్ కి చెందిన పిన్నమనేని కోటేశ్వరరావు ముదినేపల్లి ఎమ్మెల్యే గా పోటీ చేశారు. కారణం ఆయనకు అక్కడ పట్టు ఉండేది. ఈ డబల్ గేమ్ రాజకీయాలకు రెండు నియోజకవర్గాలు ప్రభావితమై ఫలితాలు తారుమారు చేసేవి. అదొక త్రిశంకు స్వర్గం లాంటి రోజులు. ఆ ఊపులో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి రేణుకా చౌదరి పార్టీని వీడి తన సొంత తెలుగు దేశం పార్టీ పెట్టుకుంది. లాంతరు గుర్తు అని గుర్తు. ఆమెకు ప్రబలమైన సపోర్ట్ ఇచ్చిన ముదినేపల్లి నియోజకవర్గంలో ఉన్న గుడ్లవల్లేరు (అంగలూరు) నాయకుడు దుగ్గిరాల ప్రభాకర్. వ్యవసాయ రంగానికి అన్యాయం జరగకుండా తన పోరాటం ప్రారంభించానని శ్రీమతి రేణుకా చౌదరి తలపాగా చుట్టి ఎడ్లబండి ఎక్కి రాష్ట్రం అంతా పర్యటించారు..ఆమె నిండైన పర్సనాలిటీ, కళ్ళతోనే హడలుగొట్టే చూపులు, ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తో పంచ్ డైలాగ్స్ తో తొడగొట్టే మీసాల పిల్ల లా ఆమెది ఒక చరిత్ర. గుడివాడ పర్యటనలో ఆమెకు చేదోడుగా నిలబడిన బడా నాయకుడు దుగ్గిరాల ప్రభాకర్. ఒక ప్రత్యేక చైతన్య రథంలో ఆమె వచ్చారు. నేను జర్నలిస్ట్ గా చాలా చిన్నవాడిని. వెళ్లి ప్రెస్ మీట్ లో ముందు కూర్చున్నాను. ఆమె ప్రెస్ మీట్ లో కూడా భయంకరమైన రుద్రకంఠంతో , పెద్ద శబ్దంతో, వీర ఆవేశంతో డాషింగ్ డైలాగ్స్ తో, ఆ ముఖ కవళికలు , కళ్ళు ఉరిమి ఉరిమి చూడటంతో నాకు భయం వేసేసింది. ఆమెలోని ఫైరింగ్ అంతా నా వంక చూస్తూనే చెప్తున్నట్లు అనిపించింది. ఆనాటి సమావేశంలో సమన్వయ కర్త గా దుగ్గిరాల ప్రభాకర్ నాకు పరిచయం అయ్యారు. ఆయన గొంతు కూడా చాలా ఆవేశంగా ఉండేది. చాలా స్పీడ్ గా గట్టిగా తన పాయింట్ ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం ఆయన ప్రత్యేకత. ఆ తర్వాత ఆయన గుడివాడ వచ్చారు. జర్నలిస్ట్ గా మారారు. నా జర్నలిస్టిక్ పద్ధతికి ఆయన చాలా సపోర్ట్ గా ఉండేవారు. ఎవరినైనా ఘాటుగా విమర్శించే విషయంలో రాజీ లేని ప్రభాకర్ ఎందుకో తెలియదు నా వెనుక నాకు తెలియకుండా చాలా గట్టిగా సపోర్ట్ చేస్తూ ఉండేవారు. ఆయన తండ్రి శివరావు గారు మంచి ఉపాధ్యాయులు. తమిరిశ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గా రిటైర్ అయ్యారని గుర్తు. చాలా నిజాయితీ పరులు. గుడివాడ మాంటిస్సోరి స్కూల్ తెలుగు మీడియం ప్రధానోపాధ్యాయులు నర్రా సత్యనారాయణ ప్రసాద్ (NSPrasad) కు మామగారు. శివరావు గారి అమ్మాయి పుష్పవల్లి గారు కూడా మాంటిస్సోరి ఉపాధ్యాయిని. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కు ఎన్ ఎస్ ప్రసాద్ కార్యదర్శి గా ఉన్నప్పుడు ఆ పనిభారం అంతా శివరావు గారే మోసారు. తన సీనియారిటీతో మంచి సేవలు జిల్లాకు అందించారు. మన గుడివాడలో ఉన్న నెక్స్ట్ థియేటర్ లు, డిమార్ట్ స్థలం కలిగిన తుమ్మల సీతారామ బ్రహ్మం, శివరావు గారు బావామరుదులు. రైస్ మిల్లర్, ఆటోనగర్ ఇండస్ట్రియల్ మరియు గుడివాడ మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేసిన దుగ్గిరాల జగన్మోహన్రావ్ స్వయానా శివరావుకు సోదరులు. గుడివాడలో దుగ్గిరాల ప్రభాకర్ కి చాలా బ్యాక్ గ్రౌండ్ ఉన్నా...తను చాలా నిర్మొహమాటంగా ఉండేవారు. లౌక్యం, నీళ్ళు నమలటం ఆయనకు చేతకావు. ఆయన సతీమణి గుడివాడ మున్సిపాలిటీ పాఠశాలలో ప్రభుత్వ ఉపా ధ్యాయినిగా ఉన్నా....ఆయన ఏనాడూ రికమండేషన్ లకు వెళ్ళిన గుర్తులేదు. సిటీ కేబుల్ న్యూస్ ఎడిటర్ గా ప్రభాకర్ చాలా సంవత్సరాలు విజయవంతంగా వార్తలను ప్రజలకు అందించారు. సిటీ కేబుల్ న్యూస్ అంటే ఒక గ్లామర్ తెచ్చారు. గుడివాడ ప్రెస్ క్లబ్ లో కూడా పనిచేశారు. గుడివాడ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులలో నేను, వీర్ల శ్రీరాం యాదవ్, రాయ్ ఆనాడు చాలా చిన్నవాళ్ళమైనా గట్టిగా పనిచేశాం. కలవని దిక్కులను కలిపాం. శ్రీరాం యాదవ్ నేడు రాష్ట్ర జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్నారు. ప్రభాకర్ నాకు డాక్టరేట్ వచ్చినప్పుడు స్వయంగా వచ్చి అభినందించారు. డాక్టర్ గంగాధరరావు అప్పుడే ఫోన్ చేసి... నీకు పెద్ద వయసు వచ్చాక డాక్టరేట్ వస్తే...అభినందించేందుకు మేము ఉండాలి కదా... చిన్న వయసులోనే డాక్టరేట్ వచ్చింది కనుక మాకు ఎంత సంతోషంగా ఉందో ఇలా పంచుకునే అవకాశం దక్కింది అని నిజాయితీగా చెప్తుంటే ప్రభాకర్ అందుకుని...ప్రతిభ గల వారికి ఆ గౌరవం అలా వస్తుంది అంటూ చాలా ఆనందంగా అభినందించారు. అంతే కాదు... మీకు డాక్టరేట్ వచ్చిందని పిసుక్కుంటున్న ప్రబుద్ధులు కలిశారు... వాళ్ళకి డైరెక్ట్ గా చెప్పాను " దమ్ము ఉన్న వాడు - వచ్చింది.. మీకు దమ్ముంటే కష్టపడండి...ఏడ్వకండి.. ఆయన్ని అభినందించి మీ దమ్ము చూపించు కోండి... అన్నాను బాబు... అంటూ తనదైన ఫైర్ బ్రాండ్ డైలాగ్స్ తో నేను పడిన దశాబ్దాల కష్టాన్ని, అధ్యయనాన్ని, అంకిత భావాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుడిగా మొదలై ఆ రాజకీయాలపై విరక్తి కలిగి, జర్నలిస్ట్ గా ఆ




రాజకీయాలపైనే యుద్ధం చేసి, తనదైన ముద్ర వేసుకున్న దుగ్గిరాల ప్రభాకర్ అస్తమయం... చాలా బాధాకరంగా ఉన్నా... తాను బాగా సిగరెట్లు కాలుస్తూ ఆలోచిస్తూ ఉంటాడు. బహుశా అదే ప్రమాదం తెచ్చి ఉండొచ్చు. ఒక మనిషి చరిత్ర పోరాటంతోనే గుర్తింపుకు వస్తుంది. అయితే ప్రభాకర్ ఆ పోరాటంలో చూపి న నిజాయితీ గొప్పది. తన బాగుకోసం పోరాడకుండా సమాజంలో ఎక్కడో వెక్కిరిస్తున్న అన్యాయం పై గుర్తు తెలియని శత్రవుతో అతను పోరాటం చేశాడు. అది ఎవరికి లాభించిం ది అంటే చెప్పలేనంత మౌనం. తన కుటుంబానికేమీ దక్కలేదు. కానీ అతని పోరాటం మాత్రం ఆగలేదు. ప్రభాకర్ వలెనే ఏ ప్రయోజనం ఆశించకుండా పోరాడే వీరులు చాలా మంది ఉంటారు. వారు ఫలానా ఫలితం కోసం పోరాడరు. పోరాడటమే వారికి తెలిసింది. అగమ్యమైన ఆ పోరాటం వృధా మాత్రం కాదు.. చిన్నదో పెద్దదో.. ఒక ఉదాహరణ చెబుతాను. బలమైన బ్రిటిష్ వారితో పోరాటం ప్రాణాంతకమని ఎవరికి తెలియదు. అందుకే గాంధీ అహింసా మార్గంలో తెలివిగా పోరాడారు. కానీ సుభాష్ చంద్రబోస్ తుపాకీ తోనే పోరాడాలని దేశం విడిచి వెళ్ళారు. 1942 లో గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రకటించారు. ఇది సహించని, గాంధీని ఎంతో గౌరవించిన బ్రిటీష్ గవర్నమెంట్ ఆయనను అరెస్టు చేసి జైలులో పడేసింది. అక్కడితో ఆగలేదు. మొత్తం కాంగ్రెస్ వాదులందరినీ జైళ్ళలో కుక్కింది. హఠాత్తుగా మన దేశంలో స్వాతంత్ర్య పోరాటం స్తబ్దుగా మారింది. గాంధీ లేరు. బోస్ దేశంలో లేరు. అంతా మౌనం. అలా పోరాటం ఆరిపోయే ప్రమాదం ఏర్పడింది. ఎలా...ఈ దేశంలో ప్రజలను చైతన్యవంతులను చేయడం. ఆ పోరాట స్ఫూర్తిని నిలపడం. అప్పుడే అరుణోదయ కమలంలా పైకి లేచారు మన అల్లూరి సీతారామరాజు. తన బాణాలతో బ్రిటిష్ వారిని ఓడించలేనని ఆయనకు స్పష్టంగా తెలుసు. తుపాకీ గుళ్ళు తన శరీరాన్ని ఛిద్రం చేస్తాయని తెలుసు. కానీ దేశం పోరాటం వీడి ధైర్యానికి చిరునామా లేదని అంతా శూన్యమైతే... మళ్ళీ రేపటికి నాయకులు వచ్చే సరికి అణిచివేత జరిగిపోతుంది. అలా జరగకూడదు. అందుకే తెలిసి తెలిసి తాను పోరాటంలో కి దూకాడు అల్లూరి. ఏదో ఫలితం వస్తుంది అని కాదు... దేశంలో పోరాటం జరుగుతుందనే సంకేతం ప్రజలకు వెళ్ళాలి. అందుకే ఏ మందు గుండు ఆయుధాలు లేని మన్యం ప్రజలకు ధైర్యం నూరిపోసి, పోలీసు ఠాణుపై కాపు కాసి ఆయుధాలు చేజిక్కించుకుని, బలమైన బ్రిటిష్ ప్రభుత్వానికి కంటికి నిదుర లేకుండా తన చేతనైనంత కాలం తిప్పి తిప్పి దాక్కుని, దాడులు చేసి చివరకు బ్రిటిష్ బుల్లెట్లకు నిలువునా బలైయ్యాడు. ఆయన పోరాటంతో స్వాతంత్రం రాదని తెలిసినా....పోరాడటం యోధుడి లక్షణం. అల్లూరి సీతారామరాజు చేసిన ఆ త్యాగం మన తెలుగు ప్రజలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది. మళ్ళీ జైళ్ళ నుంచి నాయకులు బయటకు వచ్చి పోరాటం కొనసాగించి స్వాతంత్ర్యం తెచ్చారు. అందుకే ఏదో ఫలితం వస్తుంది అని పోరాడటం అందరూ చేస్తారు. కానీ ఫలితాన్ని పట్టించుకోకుండా పోరాడిన వారే కర్తవ్య నిష్ఠులు. సమాజంలో ఎక్కడో వెక్కిరిస్తున్న లోపాలపై ప్రభాకర్ కూడా అలాగే పోరాడాడు. ప్రశ్నించటం కూడా ఒక పోరాటం అని, తిరగబడటం కూడా పోరాటం అని, అభిప్రాయం గట్టిగా చెప్పటం కూడా పోరాటం అని, ఎదుటివారు ఏది చెప్పినా ఔను అనకుండా, అడ్డుకోవడం కూడా పోరాటం అని తన వైఖరితో స్పష్టం చేసి కొందరికైనా ఆ పోరాటం అబ్బేలా, లేదా ఐడియాలో ఉండేలా మీడియా లో ఉండి పనిచేసిన దుగ్గిరాల ప్రభాకర్ చిరస్మరణీయుడే. మరణం ప్రతి మనిషినీ ఆక్రమించుకుంటుంది. దానికి ఎవరూ అతీతం కాదు. కాని మనిషిగా మనదైన ముద్ర ఈ సమాజంపై ఎలా వేసాం అనేదే చరిత్ర. దుగ్గిరాల ప్రభాకర్ కుటుంబాలకు నేను కొంత పరిచయమే. వారందరికీ నా ప్రగాఢ సంతాపం. ఇక మా ఫైర్ బ్రాండ్ ప్రభాకర్ యముడు దగ్గర కూడా వాదించేస్తాడు. ఎంతకాలం నీ సీటు, ఏ ఓటింగ్ లేకుండా అంటూ ఏదో ఒక పాయింటు తో ఆయన్ని మెప్పిస్తాడు. స్వచ్ఛమైన ఆ ప్రశ్న తన కోసమే కాదని అందరి కోసం అని ఓ సిగరెట్ వెలిగించి.. స్వర్గం చూసొస్తా... అక్కడేం ఉందో...అంటూ న్యూస్ కవరేజి కి స్కూటర్ వేసుకుని స్పీడ్ గా వెళ్ళిపోతాడు...

**సారీ బ్రదర్...వియ్ మిస్డ్ యూ....**

**-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).**

# ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటా

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20, (వార్తాప్రభ)** : జీడిమెట్ల 132 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# చెట్లు నాటటమే కాదు సంరక్షించే బాధ్యత నేటి యువతరందే



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 20 (వార్తాప్రభ)**:గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా చందనగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులతో కలిసి మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, గురుస్వామి సత్యం,ప్రసాద్ స్వామి మొక్కలు నాటారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో అయ్యప్ప స్వాములతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని రక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు.ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, శ్రీకాంత్,మల్లారెడ్డి,సంగారెడ్డి,నగేష్ రెడ్డి,రాజు,సునీత,అనంత్ రెడ్డి అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ శుభారంభం





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 20 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ ప్రారంభమయి ంది.డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా ,నేషనల్ జ్యూట్ బోర్డు మరియు శిల్పారామం సంయుక్త నిర్వహణ లో అంతర్జాతీయ హస్తకళా ఉత్సవం నిర్వహిస్తున్నారు.భారత దేశం లోని వివిధ రాష్ట్రాలనుండి చేనేత హస్త కళా ఉత్పత్తులు సందర్శకులకు ఉదయం 10 .30 నుండి రాత్రి 8.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. రాజస్థాన్ కోట చీరలు,కోల్కతా జాంధానీ,తస్సార్, బెంగాల్ కాటన్,కాంత వర్క్,ఆంధ్రప్రదేశ్ కలంకారీ,మంగళగిరి,వేంకటగిరి, ఉత్తరప్రదేశ్ బనారస్,మస్లిన్, , గుజరాత్ బందీని, రాజకోట, అజ్రాక్,మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం బెంగళూరు నుండి విచ్చేసిన హరిప్రియ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శనలో గణేశా స్తుతి, అల్లరిపు, శివాష్టకం,జగన్మోహన్, వీరిందవని వేణు,శివ పదం,చక్ర రాజా మొదలైన అంశాలను శ్రీమతి హరిప్రియ,అనూష,హేమ వర్షిణి,ప్రవల్లిక,నీరజ,కిరణశ్రీ,శ్రీలేఖ,జ్ఞాన సద్యుతి,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ముదిరాజ్ జెండా పండుగ.



**కూకట్ పల్లి డిసెంబర్ 20(వార్తా ప్రభ)**: బాలానగర్ డివిజన్ పరిధిలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ బస్తి లో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల నరేందర్ ముదిరాజ్ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం ఐక్యత ముందుకు వెళుతూ. రానున్న రోజుల్లో వివిధ రంగాలలో ముందుండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ ను ప్రారంభించిన ఏవో జి నర్మదా





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,మండలం లోని రైతులకు ఎరువుల దుకాణ దారులకు యూరియా బుకింగ్ యాప్ ను శనివారం ప్రయోగాత్మకంగా ప్రారంభించి వివరాలు తెలిపిన వ్యవసాయ అధికారి జి, నర్మదా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమకు అవసరమైనప్పుడు మన జిల్లాలో వున్న ఏ దుకాణం నుండి అయినా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారుఈ విధానం ద్వారా రైతులు ఇంటివద్దే యూరియా బుక్ చేసుకొనీ డీలర్ వద్దకు వచ్చి తీసుకొని తీసుకువచ్చునిజిల్లాలోనీ ప్రతి రిటైల్ డీలర్ వద్ద ప్రస్తుతం అందుబాటు లో ఉన్న యూరియా సంచుల వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు పట్టా భూమి యజమానులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టదారులు, నాన్ డీస్ రైతులు మరియు కౌలు రైతులుమాత్రమే చేయడానికి అర్హులని రైతులు బుకింగ్ కోసం పట్టా పాస్ బుక్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఒకసారి ఉపయోగించే పాస్వర్డ్ ఓటీపీ పంపబడుతుందానిబుకింగ్ విజయవంత మైన తర్వాత రైతుకు బుకింగ్ ఐడి వస్తుందానిఐడి తీసుకొని రైతు సెలెక్ట్ చేసిన డీలర్ వద్దకు వెళ్లాలనిరైతు సాగు చేసిన విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకొనే యూరియా సంచుల సంఖ్య ఆటోమేటిక్ గా ఉంటుందని సాగు విస్తీర్ణం బట్టి వివిధ దశలు గా విభజించటం జరిగిందన్నారు ఉదాహరణకు0 నుండి 1 ఎకరం వరకు 1దఫా 1 నుంచి 5ఎకరాల కు 2దఫాలు 5 నుంచి 20 వరకు 3 ద ఫాలు20 ఎకరాలకు పైగా 4 దఫాలు దఫా దఫా కు 15 రోజుల వ్యవధి లో కొనుగోలు చేసుకోవచ్చని అన్నారుకేటాయించిన మొత్తం యూరియా ను వివిధ డీలర్ వద్ద కొనుగోలు చేసే అవకాశం ఉందని ఉదాహరణ కు 1 ఎ కారానికి 3సంచులు కేటాయించ బడితే మూడు వేర్వేరు డీలర్ల వద్ద ఒక్కో సంచి చొప్పున కొనుగోలు చేయవచ్చనిబుకింగ్ చేసిన తేదీ నుంచి 24 గంటల వరకు మాత్రమే బుకింగ్ చెల్లు బాటు అవుతుందాని బుకింగ్ టైమ్ అయిపోతే మళ్ళీ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు

# సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా!!

● ప్రజా క్షేత్రంలో అధికార పార్టీపై పోరాడుతా ● చిరు వ్యాపారులకు తోడుగా ఉంటా ● కాలుష్య కోరల నుండి రామగుండంను కాపాడుకుందాం ● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలో కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం ఏర్పాటు చేశారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షులుగా హరీష్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..... ప్రజా క్షేత్రంలో అధికార పార్టీపై పోరాడుతా అని చిరు వ్యాపారులకు అన్నివేళలా తోడుగా ఉంటా అని అన్నారు. ఎంతో పేరు ఉన్నటువంటి రామగుండం ప్రాంతం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకుల వలన నిర్లక్ష్యానికి గురి అయి కాలుష్యంతో తల్లడిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య కోరల నుండి రామగుండంను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఏ నిరుపేదకు ఆపద వచ్చిన అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాహిద్ పాషా, శివకుమార్, రవి నాయక్, కృష్ణస్వామి, తస్లీమా భాను, నర్సింగ్, స్వాతి, వంశీ, సురేష్, రవి, అనిల్, శ్రీధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం :భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు,న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు.సమసమాజ స్థాపన,సమానత్వం,సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా,దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు.సమాన హక్కులు,మానవగౌరవం,స్వేచ్ఛ,సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందని వివరించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు,దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని,వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు,ఆలోచనలకు,మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు.న్యాయవృత్తిలో నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం,న్యాయస్థానాల విధులు,చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు.అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిర్భవిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ,న్యాయవాదుల హక్కులు,సమస్యలు,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత,న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత,రాజేందర్,సుచరిత,రవికుమార్,వినయ్ కుమార్,సూరెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులులక్కినేని సత్యనారాయణలి ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్,దేవరాజ్ గౌడ్,లక్ష్మీదేవి,సైనీ నాగేందర్,అదనం కామర్ తదితరులు పాల్గొన్నారు

# ఎవరు మెచ్చిన పాలన ఇది!!

● ప్రజాధనం వృధా చేస్తున్న ఎమ్మెల్యే ● కూల్చివేతలు కేవలం కమీషన్ల కోసమే ● పార్కింగ్ కాంప్లెక్స్ వెంటనే పూర్తి చేయాలి ● మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గంలో ఎవరు మెచ్చిన పాలన ఇది అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,కాంగ్రెస్ ప్రభుత్వంను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ పార్కింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించి మాజీ ఎమ్మెల్యే చందర్ మీడియాతో మాట్లాడారు. ప్రజాధనం వృధా చేస్తున్న ఎమ్మెల్యే కూల్చివేతలు కేవలం కమీషన్ల కోసమే అని తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ఎమ్మెల్యే ప్రజా పాలన, రైసింగ్ రామగుండం అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై ఛార్జ్ షీట్ వేసిన నేపథ్యంలో పాత మున్సిపల్ భవనాన్ని సందర్శించి అక్కడ తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మాణం తలపెట్టిన పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి అని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల రామగుండం ఎమ్మెల్యే పట్ల విశ్వాసం రోజురోజుకు తగ్గిపోతున్నదని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలు కోరుకున్న పాలన అందిస్తామని అన్నారు చందర్.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

# ట్రస్టులు సమాజ హితం కోసం పనిచేయాలి!!

**యాదవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి: డిసెంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** ట్రస్టులు సమాజ హితం కోసం పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ మేరకు సోమవారం వాలంటీర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న స్వాతి, సుజాత, సరోజన, రాజేంద్ర ప్రసాద్ లకు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేసి అభినందనలు తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న వారు సమాజ సేవలో ముందుండాలని తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడాలని రాబోవు రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ట్రస్ట్ చైర్మన్ తిరుపతి యాదవ్ ను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిల్లారపు పర్వతాలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాల అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీ కి చెందిన రమణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించింది వెంటనే ఆయన స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం మూడు లక్షల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మంజూరి చేసిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అచ్చమ్మా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ.సీ ఎంవిలు వచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి







**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 20, (వార్తాప్రభ)** : ఈసీలు మార్కెట్ వ్యాలు (ఇన్కమ్బరెన్స్) సర్టిఫికెట్ (కార్డు) రాకపోవడంతో క్రయ విక్రయ ధారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మీ సేవలోకి వెళ్లిన సబ్ రిజిస్టర్ (ఎస్ ఆర్ ఓ) దగ్గరికి వెళ్లిన ఎటువంటి సమాధానం లేదు వారైతే ఏకంగా నెట్వర్క్ లేదని సమాధానం చెబుతున్నారు. దీనితో అత్యవసరంగా విక్రయించుకున్న వారు బ్యాంకులు రుణాలు రాక అవసరాలు తీరక వారం రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని క్రయవిక్రయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నెట్వర్క్ సమస్యను పరిష్కరించి ఈ.సీ ఎం.వి లు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం అంతంత మాత్రంగా ఉన్న రియల్ ఎస్టేట్ దీని దెబ్బతో కుదేలయ్యే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.

# ఎడిటోరియల్

## జనంలోకి జగన్...ఎందుకంత చర్చ ?

రాజకీయ నాయకుడు అన్నాక జనంతోనే ఉండాలి, వారితోనే మమేకం కావాలి. నీటితోనే చేప పిల్లకు బంధం ఎలాగో నాయకుడికీ అలాగే ప్రజలతోనే బలమైన బంధం ఉంటుంది. ఇదిలా ఉంటే ఏపీలో వైసీపీ అధినేత జగన్ విషయంలో ఒక రకమైన చర్చ సాగుతోంది. అదే ఆయన ఎపుడు జనంలోకి వస్తారు అన్నది. జగన్ నిజానికి ఈపాటికే వచ్చి ఉండాల్సింది అని కూడా అంటూంటారు. ఎందుకంటే రాజకీయ పార్టీగా ప్రజలలో ఉంటేనే దానికి హైప్ వస్తుంది, గ్రాఫ్ పెరుగుతొంది. చూస్తూండగానే ఏడాదిన్నర కాలం ఇట్టే గడచిపోయింది. కానీ జగన్ మాత్రం ఇంకా జనంలోకి పూర్తి స్థాయిలో రాలేకపోతున్నారు. ఇదే ఇపుడు హాట్ టాపిక్ గా పార్టీలోనూ బయటా ఉంది. ఇక 2024 డిసెంబర్ నెలలో అంటే ఏడాది క్రితం ఇదే సమయంలో వైసీపీలో ఒక ప్రచారం అయితే సాగింది. జగన్ 2025 సంక్రాంతి నుంచి జనంలోకి వస్తున్నారు అని. ఆయన జిల్లాల పర్యటనలు చేపడతారు అని. సంక్రాంతి పండుగ పూర్తి అవుతూనే జగన్ ఏపీ అంతా కలియ తిరుగుతారని కూడా అంతా అనుకున్నారు. కానీ గిర్రున పన్నెండు నెలలు తిరిగేశాయి. మళ్ళీ సంక్రాంతి పండుగ అయితే వచ్చేస్తోంది. జగన్ మాత్రం జనం లోకి రాలేదు. రాలేదూ అంటే పూర్తిగా అయితే కాదు, ఆయన అడపా దడపా పర్యటనలు చేశారు. అయితే ఇవేమీ పార్టీ గ్రాఫ్ ని పూర్తి స్థాయిలో పెంచేవి కావు. అలా కాకుండా విపక్ష నేతగా జిల్లా పర్యటనలు చేస్తూ కొన్ని రోజుల పాటు వారి మధ్యనే ఉండేలా ప్లాన్ చేసుకుంటే అది రాజకీయంగా హీట్ పుట్టిస్తుంది. కానీ అవేమీ అయితే ఆచరణకు ఆమడ దూరంలోనే ఉన్నాయి. మరి కొద్ది రోజులలో 2025 ముగిసి 2026 వస్తుంది. సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ మొదలైంది.మరి ఈ పండుగ తరువాత అయినా జగన్ జనంలోకి వస్తారా జిల్లా టూర్లు ఉంటాయా అంటే దానికి ఇదమిద్దంగా అయితే జవాబు లేదని అంటున్నారు. ఇప్పటికైతే కోటి సంతకాల సేకరణ పేరుతో క్యాడర్ లో వేడి పుట్టించారు. అదే విధంగా నాయకులలో కొంత చలనం తెచ్చారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారు అన్న ఇష్యూని ఏదో విధంగా జనాలకు చేరవేయగలిగారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ కార్యక్రమం తాజాగా పూర్తి అయింది. దాంతో క్యాడర్ సైతం రిలాక్స్ మూడ్ లోకి వెళ్ళిపోయేలా సీన్ కనిపిస్తోంది. దాంతో జగన్ ఈ సమయంలో గేర్ మార్చాలని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే జగన్ జనాల్లోకి వస్తే ఆదరణ ఎలా ఉంటుంది అంటే బాగానే అని చెప్పుకోవచ్చు. ఎక్కడికక్కడ జనసమీకరణ ఉంటుంది. అలాగే ఆయనను చూసేందుకు వచ్చే వారూ ఉంటారు. దాంతో ఆ విషయంలో అయితే ఢోకా లేదు, కానీ జనంలోకి వెళ్తే వారు చెప్పే సమస్యల గురించి మాట్లాడాలి, అదే సమయంలో జగన్ 2014 నాటి ప్రతిపక్ష నేత కాదు, ఒక అయిదేళ్ళు ఏపీని పాలించిన సీఎం గా ఉన్నారు. దాంతో ఆయన పాలనలో కొన్ని మంచి పనులు జరిగాయి. అలాగే ఆయన ప్రభుత్వంలో చేయని కూడా చాలా ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు అయితే చేయలేకపోయారు. మరి ఆయా వర్గాలు జగన్ పర్యటనలో తమకు ఏమి చేశారు అని ప్రశ్నిస్తే ఎలా అన్నది కూడా చర్చగా ఉంది. ఆ ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం అయితే ఉంది అని అంటున్నారు. అదే విధంగా మునుపటిలా కూటమి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం లభిస్తుంది అనుకున్నా ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఎందుకు అంటే 2019 నుంచి 2024 మధ్యలో విపక్షాలకు వైసీపీ ప్రభుత్వం ఆక్షలు పెట్టిందని గుర్తు చేస్తున్నారు. అలా ఆంక్షలతో పర్యటనలు అనుమతులు ఇస్తే అది కూడా ఇబ్బందిగానే ఉంటుంది అని చెబుతున్నారు. మొత్తం మీద జగన్ జనంలోకి ఎపుడు వస్తారో తెలియదు కానీ వస్తే ఏమి జరుగుతుంది, ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుంది అన్నది మాత్రం చూడాల్సి ఉందని అంటున్నారు.

# 53వ డివిజన్ సింగరాజు వారి వీధిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం






**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53 వ డివిజనులో సింగరాజు వీధిలో ఉన్న ఓ స్కూల్లో శనివారం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం స్థానిక కార్పొరేట్ ర్ మహదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పరిశుభ్రత గురించి కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ప్రతిజ్ఞ చేయించారు.పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల మీద కాలువ లలో చెత్త వేయకుండా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని,విద్యార్థులు కూడా శుభ్రత పాటించాలని, ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కొవాలని తెలిపారు. కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని కోరారు.క్రమశిక్షణతో కూడిన చదువు మాత్రమే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లుతుంది అని తెలియ చేశారు. తరువాత విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి సి పి బోస్, స్కూల్ కారెస్పాన్సడెంట్ స్టీఫెన్,ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమతోపాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలి- మేయర్, రాయన భాగ్యలక్ష్మి

**ప్రపంచం లోనే విజయవాడ నగరపాలక సంస్థను సుస్థిరత్వానికి ఒక మోడల్గా ఉంచాలి- కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనలో పరివర్తన రావాలని, ప్రతి ఒక్కరూ తమతోపాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని ప్రతి ఒక్కరూ తమతో పాటు బయటకు వెళ్లేటప్పుడు తమ తో పాటు నిత్యావసర వస్తువుగా గుడ్డ సంచిని పెట్టుకుని బయటికి వెళితే ఎటువంటి వస్తువు వినియోగం చేసుకున్న ఆ సంచిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే మన వంతు సహాయంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో మొక్కలను నాటుకోవాలని, మిద్దెల పైన కూరగాయలను పండించుకోవచ్చు అని, తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పర్యావరణాన్ని కూడా పరిరక్షిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రాబోయే తరానికి మన ఇవ్వగలిగే ఆస్తి ప్రకృతి వనరులని, కావున పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధిస్తూ, సుస్థిరత్వం సాధించడంలో విజయవాడ నగరపాలక సంస్థను ఒక మోడల్ గా ఉంచాలని అది భావితరాలకు మాత్రమే సాధ్యమని, అక్కడ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల మూడు సర్కిళ్ళు, అన్నీ వార్డుల్లో, ప్రతి సచివాలయంలో కార్యక్రమం జరిపి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై శ్రీనివాస్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనాత్మకతే విజయానికి పునాది






**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 20:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలనే తపనతో పాటు తమలోని సృజనాత్మకతను విభిన్నరీతిలో ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడు అద్భుతమైన విజయాలు సాధించవచ్చని విట్ (ఆంధ్రప్రదేశ్) యూనివర్శిటీ ఇంక్యుబేషన్ సెంటర్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రొఫెసర్ అమిత్ చావన్ అన్నారు. కెబిఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యాన శనివారం కాన్ఫ్లుయెన్షియా 2కె 25 (జాతీయస్థాయి స్టూడెంట్ మీట్) వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమిత్ మాట్లాడుతూ విజయాలు సాధించడానికి అడ్డదారులు ఉండవని, విభిన్నమైన పద్ధతుల్లో ప్రయత్నించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ప్రయత్నం సఫలం కావాలన్న నియమం లేదని, అడ్డంకుల్ని ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలన్నారు. ప్రతి విద్యార్థీ తనకంటూ స్వతంత్ర వ్యవస్థ ఏర్పాటుచేసుకునే స్థాయికి చేరుకోవాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.కృష్ణన్ మాట్లాడుతూ యువతరం ఉద్యోగం కోరుకునే దశ నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతలో అద్భుతమైన శక్తిసామర్థ్యాలు ఉన్నాయని, వాటిని చక్కటి ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాల కోసం ఎదురుచూడకుండా, అవకాశాలను సృష్టించుకునే దిశగా దృష్టి సారించాలన్నారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎం.వి.కె.హరగోపాల్, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు,కామర్స్ విభాగాధిపతి ఎ.హేమంత్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బిజినెస్ హంట్, ప్రొడక్ట్ లాంచ్, హ్యూమన్ హంట్, స్టాక్ మార్కెట్, ఐడియా పిచింగ్, మిస్టర్ అండ్ మిస్ కాన్ఫ్లుయెన్షియా, గ్రూప్ డ్యాన్స్, ఫ్యాషన్ షో, ట్రెజర్ హంట్, స్పాట్ ఫొటోగ్రఫీ, ఇన్ స్టా రీల్స్ అంశాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 60 కళాశాలల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

## పెరిగేడు వద్ద సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన గరికపాటి శివశంకర్



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 20 (వార్తాప్రభ)**ఉమ్మడి కృష్ణా జిల్లా,గన్నవరం నియోజక వర్గం, బాపులపాడు మండలం ఆర్ అండ్ బి రోడ్డు కృష్ణాజిల్లా పెరికీడు నుండి ఏలూరు జిల్లా వంగాయ గూడెం వరకు,పెదపాడు ప్రధాన రహదారి తలెత్తిన రోడ్డు ఆక్రమణ సమస్య 2 రోజులు క్రితం పరిష్కరించి, ఈ రోజు సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదిపరులు పాల్గొన్నారు.

## ఆస్వాదించు! మట్టి పరిమళం




మట్టితో మానవునికి
అంతులేని అనుబంధము
దైనందిన జీవితాన
గోచరించు ఈ సత్యము
అన్నదాతకు అనుభవము
ఈ ఘన మట్టి పరిమళము
హలముతో పొలాలు దున్ని
పెట్టును కడుపుకు అన్నము
మట్టిలోనే ఆటలు
ఆడుతారు చిన్నారులు
విడదీయ రాని బంధము
దానిలోనే మమేకము
మట్టి మర్మమే గొప్పది
తెలుసుకుంటే మంచిది
మట్టిలో కలిసే వరకు
అదే అమ్మ ఒడి మనకు
మట్టిలో మాణిక్యాలు
అమూల్యమైన ఖనిజాలు
దొరుకు స్థలం అదే అదే
గమనించుము పదే పదే
మట్టికుంది ప్రాముఖ్యత
గుర్తుపెట్టుకో అంచేత
మట్టి పరిమళం గురించి
తెలుసు కొమ్ము దాని మంచి

**-బాలబంధు గద్వాల సోమన్న**, ఎమ్మిగనూరు
,సెల్:9966414580

# ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరైనది కాదని, ఆ పథకంలో మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్త ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును పేద ప్రజల ఆకలి తీర్చే ఉపాధి హామీ పథకం కి కొనసాగించడం ఉత్తమమని ఆయన పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీని గౌరవించుకోవడం దేశ ప్రజలందరి అభిమతమని ఆయన పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం ఉన్న 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం అభినందనీయమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ పథకానికి ప్రజలందరికీ ఎంతో పరిచయమైన మహాత్మా గాంధీ పేరును కొనసాగించడం ద్వారా ప్రజలకు కొత్త పేరు వల్ల ఏర్పడే గందరగోళాన్ని తొలగించినట్లు అవుతుందని వివరించారు. దేశ ప్రజల అభీష్టం మేరకు ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించడం ఉత్తమమని ఆకుల శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా మహాత్ముని పేరు ను అన్ని పార్టీల వారు గౌరవించడం జరుగుతోందని వివరించారు. గతంలో వలనే ఉపాధి హామీ పథకానికి పేరు కొనసాగించడం పాటు అందుకు అయ్యే ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరించడం సముచితమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త విధానంలో పేర్కొన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 60:40 నిష్పత్తిలో అనేక రాష్ట్రాలు 40 శాతం వాటాన్ని భరించే స్థితిలో లేవని ఆకుల శ్రీనివాస్ వివరించారు. తద్వారా పేదలకు ఉపాధి పని దినాలు తక్కువైపోయి వారు అర్ధాకలితో అలమటించే ప్రమాదం ఏర్పడుతుందని ఆకుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఉపాధి హామీ పథకాన్ని గతంలో వలనే యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నేడే పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

**పోలియో చుక్కతో పోలియో అంతం...డాక్టర్ మెహతాబ్**



**చేజర్ల డిసెంబర్ 20 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని గ్రామాలలో నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చేజర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ షేక్ మెహతాబ్ తెలిపారు. మండల పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల గల పిల్లలు 3376 మంది ఉన్నట్లుగా వారు తెలిపారు. మొత్తం 100 శాతం టీకాలు వేసే విధంగా సిబ్బందికి తెలిపామని ఆ విధంగా మొత్తం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.21వ తేదీ ప్రారంభమై 23వ తేదీ ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా వంద శాతం పూర్తిచేసి ముగిస్తామని ఆమె తెలిపారు.హై రిస్క్ ఏరియా పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి బిడ్డకు పోలియో చుక్క అవసరమని పసి పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## కంబంపాటి రామ్మోహన్ రావు కు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పరామర్శ..





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీడీపీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు తల్లి వెంకట నరసమ్మ కు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాళులు అర్పించారు.. అనారోగ్యం కారణంగా ఇటీవల వెంకట నరసమ్మ తనువు చాలించారు.. శనివారం పెద అవుటుపల్లి లోని కంభంపాటి నివాసానికి వెళ్లిన సుజనా చౌదరి కంభంపాటి వెంకట నరసమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.. అనంతరం రామ్మోహనరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు..

## లబ్ధిదారులకు పోల్డింగు చైర్ అందజేత



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ చిన్ని ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్ పి కార్యాలయం వద్ద ఇటీవల జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలువురు పలు రకాలుగా ఎదుర్కొంటున్న వారి కుటుంబ సభ్యులు పార్లమెంట్ సభ్యులు కలవగా వారికి 47వ డివిజన్ కుండలమార్కెట్ వద్ద నివాసం ఉంటున్న పైలా సత్యనారాయణ కి శనివారం ఫోల్డింగ్ చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో.47వ డివిజన్ అధ్యక్షుడు నాగోతి రామారావు.46అధ్యక్షుడు పోతిలేతి లోకేష్. పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు రాళ్లపూడి మాధవ. కట్టా సాంబయ్య. ముదుకుపూడి కోటేశ్వరరావు. గూడేల ఉమామహేశ్వరావు. లక్కోజు మోహన్ రావు. వేసుపువు ఆనందు. దుక్కా మస్తాన్. సాయి. దుర్గారావు. శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53 వ డివిజనులో శనివారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.నూర్ఉల్ హక్ (డ్రైన్ వీధి) లో సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో పాడైన ఐరన్ మెష్ మరియుపంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద బావిపంపుల ప్లాట్ ఫారం , కాలువ నిర్మాణ పనులకు కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ ఇంచార్జీ పులిచేరి రమేష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు నందీటి విజయలక్ష్మి,8 నందిపాటి నరసింహారావు, కంచి బాబు, కాజ, రవి, సోలజర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్.



**మచిలీపట్నం డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సత్య హాస్పిటల్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంను కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి ప్రారంభించారు.ఉచిత మెగా మెడికల్ క్యాంపును న్యాయమూర్తులు, న్యాయవాదులు , జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ తదితర కోర్టు సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సత్య హాస్పిటల్ డాక్టర్ సత్య ఫణింద్ర మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వారిలో బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ (ఎముకుల పట్టుత్వం) ఎముకలలో కాల్షియం ,ఖనిజ పదార్థాలను కొలిచి, ఆస్టియోపోరోసిస్ను తనిఖీ చేశామన్నారు. ముఖ్యంగా కోర్టు సిబ్బంది కు వెన్నెముక, తుంటి మణికట్టులో ఎముక నష్టాన్ని పరీక్షించి తగిన మందులను సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు ,రేవతి థియేటర్ పుప్పాల మణిశేఖర్ ,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం

## చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం అని అది ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. శనివారం నాడు కొండపల్లి బాలికోన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా పర్యావరణ రంగంలో అవకాశాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో కొంత అవగాహన కలుగుతుందన్నారు.అందులో భాగంగా నేడు కొండపల్లి బాలికోన్నత



పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ రంగంలో అవకాశాలు అనే అంశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యంతో పాటు విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపాలిటీ వారికి అప్పగిస్తే వారు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పరిశుభ్రత చోటుచేసుకున్న ప్రాంతాల్లో అక్కడ ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తే ఆ ప్రదేశంలో చెత్తవేసేందుకు ఎవరికీ మనస్సు రాదన్నారు.రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించాలని కోరారు.రోడ్లపై వ్యర్థాలు వేయరాదని, చెత్త కనిపిస్తే డస్ట్ బిన్ లో వేయాలని కోరారు.ప్రజలకు పరిశుభ్రమైన గాలి,నీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు.స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు కలిసి రావాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా శుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించాలని, రాష్ట్రాన్ని,మన మునిసిపాలిటీని స్వచ్ఛంగా మార్చాలన్నారు.భవిష్యత్తు తరాలకు స్వచ్ఛ పర్యావరణాన్ని అందించడానికి మనమందరం కృషి చేయాలని కోరారు.అనంతరం విద్యార్థునుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కొండపల్లి మునిసిపాలిటీ కమిషనర్ వెంకటరత్నం,కో ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని,నగీనా,పాఠశాల కమిటీ సభ్యులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో రహిత సమాజం నిర్మిద్దాం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):** 21 డిసెంబర్ ఆదివారం 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో శకుంతల. శనివారం నాడు జూపూడి గ్రామంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం పి హెచ్ సి డాక్టర్ ఫర్హీన్ మాట్లాడుతూ పోలియోను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు పద్ధతిగా భావించి ఆదివారం ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వఛ్చాంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జిఎస్ బి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి, భాగ్యలక్ష్మి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవం వ్యాస రచన పోటీల విజేతలకు

### బహుమతి ప్రదానోత్సవం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి...





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధిఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల సందర్భం గా సురూర్-ఎ-ఉర్దూ మహోత్సవం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలు, భాషా సమానత్వానికి దివంగత మాజీ ప్రధాని ... అటల్ బిహారీ వాజ్ పేయి చేసిన సేవలు... అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం శనివారం ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుఖ్ షుబ్లీ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ జిల్లాలో ప్రతిభ కనబర్చిన విజేతలకు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశంశా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ అభివృద్ధి కి క్రిషి చేయాలని సూచించారు. అకాడమీ అబివృద్ధికి అవసమరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని సుజనా హామీ ఇచ్చారు. ఉర్దూ అకాడమీ కి సంబందించిన లైబ్రరీ ఏర్పాటుకు సహకరించాలని చైర్మన్ ఫారుఖ్ షుబ్లీ తో పాటు సభ్యులు ఎమ్మెల్యేను అభ్యర్థించారు. అధికారులతో మాట్లాడి లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్. ఫారూఖ్ షూబ్లీ ఎమ్మెల్యే సుజనా ను సత్కరించారు..కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఉర్దూ అకాడమీ సభ్యులు , మదరసా విద్యార్థులు పాల్గొన్నారు..

## సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్.



**మోపిదేవి: అవనిగడ్డ: డిసెంబర్ 20(వార్తాప్రభ ప్రతినిధి)** పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మోపిదేవి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు , బీసీ సంఘ నేతలు కృష్ణ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఎంఎల్ఏ కు స్వాగతం పలుకుగా.. పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు .ఆలయ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదములు కృష్ణ ప్రసాద్ కు అందించారు.

# సోషల్ మీడియాలో విపరీత ధోరణులపై చర్చ జరగాలి- మంత్రి లోకేష్

- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జనవరిలో సెమినార్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్



**అమరావతి, డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జనవరిలో నిర్వహించే సెమినార్కు హాజరవుతారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. శనివారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఐ జె యూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కామ్రేడ్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజే బృందం మంత్రి లోకేష్ ని కలిసింది. ఈ సందర్భంగా వివిధ అంశాలు మంత్రి లోకేష్ తో చర్చించారు. "సోషల్ మీడియా.. ప్రస్తుత ధోరణులు" అనే అంశంపై ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జనవరిలో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించింది. దీనికి మంత్రి లోకేష్ అంగీకారం తెలిపారు. సోషల్ మీడియా లో పెరిగిపోతున్న విపరీత ధోరణులపై పై చర్చ జరగాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చొరవ తీసుకొని ఇలాంటి సెమినార్ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు ముఖ్యంగా జర్నలిస్టులకు సోషల్ మీడియాలో జరుగుతున్న విపరీతధోరణులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత యూనియన్ల పైన ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు. దీనితోపాటు జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అన్నిటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు . 2026 ఫిబ్రవరిలో జరిగే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ప్లేనరీ సమావేశాలు విజయవాడలో జరగబోతున్న విషయాన్ని లోకేష్ దగ్గర ఐ జె యూ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రస్తావించారు. సమావేశాలు విజయవంతం కావాలని, ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఉపాధ్యాక్షులు చావరవి పాల్గొన్నారు.

# సి.ఎస్.ఈ.బి ఇటుకల తయారీ ద్వారా మహిళలకు స్థిర ఆదాయం- కేశినేని జానకి లక్ష్మీ

**● ఎన్.ఐ.ఆర్.డి లో బ్రిక్స్ తయారీ పై 4వ బ్యాచ్ శిక్షణ విజయవంతంగా పూర్తి ● శిక్షణ పూర్తి చేసిన 35 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రధానం ● మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానకి లక్ష్మీ హాజరు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణానికి హాని కలగకుండా తయారు చేసే (కంప్రెస్డ్, స్టెబిలైజ్డ్, ఎర్త్ (బ్రిక్స్) సి.ఎస్.ఈ.బి ఇటుకలకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా వుంది. ఈఇటుకల తయారీ మహిళలకు మంచి ఉపాధి అవకాశంగా మారుతుందని,. తక్కువ పెట్టుబడితో చిన్న స్థాయి యూనిట్లుగా ప్రారంభిస్తే స్థిరమైన ఆదాయం పొంది మంచి లాభాలు సాధించవచ్చునని ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ తెలిపారు.ఎంపీ కేశినేని శివనాథ్ సారధ్యంలో కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 18 నుంచి 20 వరకు మూడు రోజుల పాటు జరిగిన CSEB(కంప్రెస్డ్, స్టెబిలైజ్డ్, ఎర్త్ (బ్రిక్స్) ఇటుకల తయారీపై శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రిక్స్ తయారీ లో శిక్షణ పూర్తి చేసిన ఎన్.టి.ఆర్ జిల్లా ఎస్.హెచ్.జి కి చెందిన 35 మంది మహిళలకు కేశినేని జానకి లక్ష్మీ సర్టిఫికెట్స్ అందజేశారు. వారందరితో స్వయంగా మాట్లాడి శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో ఈ ఇటుకలను బాగా వినియోగిస్తున్నారని..వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఏర్పడిందన్నారు.. మహిళలు స్వయం సమృద్ధి దిశగా ముందుడుగే వేయాలని, అందుకు కేశినేని ఫౌండేషన్ ఎల్లప్పుడు సహకారం అందిస్తుందని కేశినేని జానకి లక్ష్మీ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళలు సాధికారత, ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ఎంపీ కేశినేని శివనాథ్ మార్గదర్శకత్వంలో కేశినేని ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రోపెసర్ (సి.ఐ.ఎ.టి.ఎస్.జె -హెడ్) డాక్టర్ సి.కత్తిరేషన్, అసోసియేషన్ ప్రోఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శక్తివేల్ , ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, కన్సల్టెంట్ బి.ఎన్.మణి, ఎన్టీఆర్ జిల్లా రూరల్ ఎన్.ఐ.ఆర్.డి కో- ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మలతో పాటు కేశినేని ఫౌండేషన్ సిబ్బంది, ఎన్.ఐ.ఆర్.డి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం కవులను కళాకారులను ప్రోత్సహించాలి.

## నంది అవార్డు గ్రహీత ముత్యాల ఏసుబాబు.



**మచిలీపట్నం డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కళాంజలి థియేటర్స్ పద్య నాటకోత్సవం లో భాగంగా శనివారం స్థానిక బచ్చుపేట మహతి కళావేదికలో రంగస్థలం కళాకారులకు పురస్కారలు, అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం సాహితీ మిత్రుల సంఘ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, సీనియర్ పాత్రికేయులు నందం రామారావు,ఆత్మీయ అతిథిగా ముత్యాల ఏసుబాబు, గౌరవ అతిథిగా మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి. పెద్దిరాజు హాజరయ్యారు. మచిలీపట్నం రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి ముత్యాల బాలస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాంజలి థియేటర్స్ అధ్యక్షులు ఈ టీవీ పాడుతా తీయగా ఫ్రేమ్ కళాకారుడు టీ. రాజా బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత ముత్యాల ఏసుబాబు మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయించిన నిధులు కళాకారుల పెన్షన్లకు కళాకారుల యొక్క ప్రోగ్రాములకు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. తమ జీవితాన్ని రంగస్థలానికి అంకితం చేసిన కళాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉండాలని అన్నారు.. ఒక నటుడు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ కి ఉందని ఏసుబాబు అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవాలయాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కళాకారులు చేత పౌరాణిక మరియు సాంఘిక నాటకాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ముఖ్యఅతిథి సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కళలకు కళా రంగానికి పుట్టినిల్లు అయిన మచిలీపట్నానికి ఎంతో చరిత్ర ఉందని కళాంజలి థియేటర్స్ ప్రదర్శనలు శని ఆదివారాలలో మచిలీపట్నంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వరంగా అర్హులైన వృద్ధ కళాకారులకు పెన్షన్లు తక్షణమే అందజేయవలసిన అవసరం ఉందని అన్నారు. కళాకారుల కోసం మచిలీపట్నం లోని టౌన్ హాల్ ను వెంటనే రీ మోడల్ చేసి సాహితీ సంస్కృతి సంస్థల కి అందించవలసిన అవసరం ఉందని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలని బాలాజీ అన్నారు. సీనియర్ పాత్రికేయులు నందం రామారావు మాట్లాడుతూ బుల్లితెర ద్వారా నాటక రంగం ప్రజలకు దగ్గరవుతుందని కళంజలి థియేటర్స్ అధ్యక్షులు టి రాజా బాబు మచిలీపట్నం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు గౌరవ అతిధి టీ. పెద్దిరాజు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో నాటకాలకు ఎంతో గుర్తింపు ఉందని మారుతున్న కాలానుగుణంగా నాటకాలకు గుర్తింపు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువ కళాకారులు ముందుకు రావాలని అందుకు శ్రీ కళాంజలి థియేటర్స్ కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. సీనియర్ రంగస్థల కళాకారులు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావు నితూమాటి రాజేశ్వరరావుని, దశిక రమేష్ లను శ్రీ కళాంజలి థియేటర్ తరపున సన్మానించి మెమోంట్ లు అందజేశారు ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రంగ స్థల కళాకారులు సంఘము పూర్వ అధ్యక్షులు చలమలశెట్టి గాంధీ, ప్రముఖ నటులు టి. రాజేశ్వరరావు ఎండి బేగ్ శివశ్రీ, కళాంజలి థియేటర్స్ కార్యనిర్వహక కార్యదర్శి దర్శక రమేష్ కార్యదర్శి అనిల్ చక్రవర్తి ఉపాధ్యక్షులు టి ఉమామహేశ్వరరావు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# నేడే పల్స్ పోలియో.

## నిండైన జీవితానికి రెండే చుక్కలు.



**మచిలీపట్నం డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 21 పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 1. సంవత్సరం నుండి5.సం. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని జిల్లా అధికారులు ప్రజలకు సూచించారు. పల్స్ పోలియో మీ ఇంటికి దగ్గరగా ఉన్న సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలను మీ దగ్గరలో ఉన్న సచివాలయం తీసుకువెల్లి పల్స్ పోలియో వేయించాలని అధికారులు తెలిపారు. పోలియో నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన కేంద్రాలకు మీ చిన్నారులను తీసుకెళ్లి పోలియో చుక్కలు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి ఇది మీ బిడ్డ పోలియో మహమ్మారి బారిన పడకుండా అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం అధికారులు తెలిపారు.

# చిన్నయ్య సూరి జయంతి.



**మచిలీపట్నం డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు శనివారం పరవస్తు చిన్నయ్య సూరి జయంతి ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ ఆయన చిత్రపటాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరవస్తు చిన్నయ్యకి సూరి అనేది బిరుదు ప్రసిద్ధిగాంచిన తెలుగు రచయిత,పండితులు అని అన్నారు. ప్రసిద్ధ నవలలు రచనలు చేసిన ఘనుడన్నారు. విశ్వ నిఘంటువు/ అకారాది నిఘంటువు/ ఆంధ్ర దాతువులు /బాల వ్యాకరణం/ నీతిచంద్రిక మొదలగునవి ఎన్నో ఆయన కలం నుండి జాలువారిన రచనలు అన్నారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి. విజయ్ కుమార్ మాట్లాడుతూ పద్యానికి నన్నయ ౦గద్యానికి చిన్నయ్య అనే లోకోక్తి ఉండేది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# చేజర్లలో విజిలెన్స్ సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు





**చేజర్ల డిసెంబర్ 20 (వార్తాప్రభ)** విజిలెన్స్ అధికారులు మరియు సివిల్ సప్లైస్ అధికారులు చేజర్ల గ్రామం నందు తనిఖీలు నిర్వహించి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ మార్కెట్ లో విక్రయిస్తున్నారని గుర్తించి 13 సిలిండర్లను సీజ్ చేయడం జరిగింది.సీజ్ చేసిన సిలిండర్లు విలువ ?37,500/- నమోదు చేసి పంచనామా నిర్వహించి సీజ్ చేసిన సిలిండర్లను తగు భద్రత నిమిత్తం చిత్తలూరు గ్యాస్ ఏజెన్సీ వారికి అప్పగించడం జరిగింది.ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ శ్రీహరి రావు విజిలెన్స్ తహసీల్దారు కృష్ణ ప్రసాద్ విజిలెన్స్ ఏఈ వెంకట రెడ్డి సివిల్ సప్లైస్ డి టి ఐ.రవి కానిస్టేబుల్ బాబ్జీ ప్రసాద్ పాల్గొన్నారు.

# జీఐఎస్ మ్యాప్ లతో మెరుగైన గ్రామాభివృద్ధి

### - ఎంపీడీవో డి.శకుంతల



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** జీఐఎస్ మ్యాప్ ల ద్వారా మెరుగైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) రూపొందించవచ్చుని ఎంపీడీవో డి.శకుంతల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్ లకు స్వామిత్వ సర్వే, ఓన్ సోర్స్ రెవెన్యూపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కచ్చితమైన రికార్డులతో ఆస్తి వివాదాలను తగ్గించాలన్నారు. ఆస్తి పన్ను వసూళ్లను క్రమబద్ధీకరించాలన్నారు. గ్రామ పంచాయతీలు ప్రభుత్వ గ్రాంట్లు కాకుండా సొంతంగా పన్నులు (ఆస్తి పన్ను), పన్నుయేతర మార్గాలు (సేవా రుసుములు, అద్దెలు, లైసెన్స్ ఫీజులు, వ్యాపార రిజిస్ట్రేషన్లు) ద్వారా సంపాదించే ఆదాయం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, అభివృద్ధిని పెంచుతోందన్నారు. ప్రభుత్వంపై ఆధారపడటాన్ని తగ్గించి గ్రామ పంచాయతీలు ఆర్థిక స్వాతంత్ర్యంతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి.ప్రసాద్, జీఎస్ డబ్ల్యూ ఎస్టీవోటీలుగా వ్యవహరించారు.

## ముగ్గుల పోటీల వల్ల మహిళల్లో ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుంది.

### తాడిబోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 20 (వార్తాప్రభ)**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా శనివారం ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ నాలుగో బ్లాక్ మరియు లింగంపల్లి బాపునగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో ఉమాచంద్రశేఖర్ మరియు విజయలక్ష్మి జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు కస్తూరి,తన్వీర్ బేగం మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి,శివరామకృష్ణ చంద్రశేఖర్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరులై ప్రవహిస్తున్న మురికి నీటి ప్రవాహాలు.

### పట్టించుకోని అధికారులు ఇదీ జవహర్ నగర్ వైచిత్రి.



**జవహర్ నగర్ డిసెంబర్ 20: (వార్తా ప్రభ)**జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని వివిధ కాలనీలలో మురికి నీరు ఏరులై ప్రవహిస్తుండగా పట్టించుకునే అధికారులే కరువయ్యారని జవహర్ నగర్ లోని వివిధ ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ నగర్, సిపిఐ కాలనీ, డెంటల్ కాలేజ్ నుండి గబ్బిలాల పేట అన్ని కాలనీలలో మురుగునీరు కాల్వ ద్వారానే మురికి నీరు బయటకు వెళ్తుంది. కానీ ఈ సమస్య నిరంతర ప్రక్రియగా జరుగుతూనే ఉన్నది. ఇప్పటివరకు ఎంతోమంది ప్రజాప్రతినిధులకు ఈ సమస్య గురించి విన్నవించినా ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గబ్బిలాల పేటలోని పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అపరిశుభ్రతకు నిలయంగా మారిన ఈ మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య ఇప్పటినుండి లేదని(గ్రామపంచాయతీ ఏర్పడ్డప్పటినుంచి నేటి జిహెచ్ఎంసి గా మారిన క్రమం వరకు ఈ మురికి కాలువ మాత్రం ఇప్పటివరకు కూడా పరిష్కారం కాకుండానే ఉన్నదని ఇప్పటికైనా చిన్న పిల్లలు వృద్ధులు మహిళలు నడవడానికి ఇబ్బందికరంగా ఉండడంవల్ల మురికి కాల్వల వల్ల దోమలు ఈగలు కుక్కలు మొదలగునవి స్వైర విహారం చేస్తున్నాయని, సూక్ష్మ క్రిముల వల్ల ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్లు మొదలగు అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుకుంటున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10 వేలు జరిమాన-సీఐ చంద్రశేఖర్

### జి.కొండూరులో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ర్యాలీ





**జి.కొండూరు: డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10 వేలు జరిమాన తప్పదని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ వెల్లడించారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో జి.కొండూరు ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, అధికారులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి పాటించే నియమాలు, జాగ్రత్తలు, ఇందులో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ఫోన్ వాడకుండా ఉండటం, వేగ పరిమితిని పాటించడం, పాదచారులు ఫుట్‌పాత్‌పై నడవడం, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం వంటి వాటిగురించి అవగాహన కల్పించారు.ఎస్ ఐ సతీష్ కుమార్ మాట్లాడు ద్విచక్ర వాహనాలకు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని సూచించా రు.డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం ప్రమాద కరమన్నారు.వేగ పరిమితిని పాటించాలనీ, ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, పాఠశాలల దగ్గర వేగాన్ని తగ్గించాలని వాహన దారులకు అవగాహన కల్పించారు.రోడ్డు దాటే ముందు ఎడమ, కుడి, మళ్ళీ ఎడమ వైపు చూసి వాహనాలు లేవని నిర్ధారించుకున్న తరువాతే రోడ్డు దాటాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకోవడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమం





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20, (వార్తాప్రభ)** : కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని శనివారం జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, అలాగే ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా, ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్ అశోక్ పొడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం, ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ ఎ.సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీ హరి బుక్య, జి. జగదీశ్వరరావు, ఈ. తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. వారు పాల్గొనడం సాంకేతిక చర్చలకు పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది.అదేవిధంగా రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) ఆర్.కె.వి. నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్ నిస్టాలాతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్ఎస్, పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, అలాగే ఎస్ సి ఎం, హెచ్ఆర్ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం, సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన, ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు, అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సి ఈ పి లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు.

## రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ డిసెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన స్థానిక సాలిపేట కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా మరో అతిథిగా విచ్చేసిన నగర పాలక సంస్థ కమీషనర్ సత్యనారాయణ సైన్స్ లోగో ను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మన జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉండాలని అందుకు అవసరమైన సహకారం అందిస్తానని విద్యార్థులను ఉపాధ్యాయులను ఆనందింపజేశారు. జిల్లా విద్యా శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులను సైన్స్ పట్ల ఆకర్షితులయ్యేలా బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్ జిల్లా సైన్స్ రిపోర్ట్ ను అందించారు. కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అంతా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చిట్టి బుర్రలు భవిష్యత్ ఆవిష్కరణలకు నెలవులు అని కితాబునిచ్చారు. విద్యార్థులను ఈ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్ర పాదంలో నిలపడానికి కృషి చేస్తున్న సైన్స్ అధికారి వినీల్ ను ఆమె అభినందించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో ప్రథమ స్థానాలు పొందిన జి.శివ జ్యోతి, జె.నవ్య, డి. రేవతి, కె.పల్లవి లాస్య, టి. గంగా భవాని, ఆషా జ్యోతి, సి హెచ్ .ప్రకృతి, శివ దుర్గ, వినయ్ తేజ, ఐ.భారతి, వి. వి.రమణ మూర్తిలకు ఆకర్షణీయమైన జ్ఞాపికలు అందించారు వీరందరూ 23, 24 వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనవలసి ఉంది. ద్వితీయ స్థానం పొందిన విజేతలకు కూడా మెమెంటోలను సర్టిఫికెట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ మండల విద్యా శాఖాధికారులు తాడి సుబ్బారావు,చెవ్వూరి రవి, కాకినాడ రూరల్ విద్యాశాఖాధికారులు రంగారావు, శ్రీనివాస్ కుమార్ సాలిపేట ప్రధానోపాధ్యాయుడుపుష్పగిరి జార్జి, బంగార్రాజు,రవిరాజు, వై. శ్రీనివాసరావు, సాయి మోహన్ శ్రీనివాసరావు, జె.సుబ్బలక్ష్మి శ్రీవల్లి తదితర ప్రధానోపాధ్యాయులు చింతా నారాయణ మూర్తి,సూర్య మూర్తి, వెంకటేశ్వర రావు, ఉదయ్ భాస్కర్, గోవిందరాజు, దుర్గాప్రసాద్, అయినవల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఔషధ విద్యా మరియు పరిశోధనా సంస్థ స్నాతకోత్సవం





**కూకట్ పల్లి,డిసెంబర్ 20(వార్తా ప్రభ):**జాతీయ ఔషధ విద్యా మరియు పరిశోధనా సంస్థ (నైపర్), హైదరాబాద్ యొక్క 13వ స్నాతకోత్సవం 2025 డిసెంబర్ 20న సంస్థ ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించబడింది. బాలానగర్ శనివారం ఈ కార్యక్రమం యొక్క విశిష్ట అతిథి ప్రొఫెసర్ దుర్గ్ సింగ్ చౌహాన్ (ఉత్తరాఖండ్ సాంకేతిక విశ్వవిద్యాలయం మరియు ఉత్తరప్రదేశ్ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ఏఐయూ%–%న్యూఢిల్లీ మాజీ అధ్యక్షుడు, అలాగే యూజీసీ, డీఎస్టీ, ఎన్ఏబిఎల్, ఎన్బిఎ మరియు ఎఐసిటీఈ మాజీ సభ్యుడు) మరియు డా. మురళి రామచంద్ర, ఆరిజీన్ ఆంకాలజీ లిమిటెడ్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, దేశవ్యాప్తంగా ఉన్న నైపర్ సంస్థల డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గౌరవప్రదంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ శైలేంద్ర సరాఫ్ మాట్లాడుతూ, కేవలం 18 సంవత్సరాల కాలంలోనే నైపర్ హైదరాబాద్ ఔషధ విద్యా మరియు పరిశోధన రంగంలో అత్యుత్తమ కేంద్రంగా అవతరించిందని తెలిపారు. దీనికి నిదర్శనంగా NIRF-2025లో 5వ ర్యాంక్ సాధించిందని చెప్పారు. బలమైన పరిశోధన ఫలితాలు, పరిశ్రమ–అకాడమిక్ భాగస్వామ్యాలు మరియు విద్యార్థుల ప్రతిభే ఈ నిరంతర అభివృద్ధికి కారణమని పేర్కొన్నారు.నైపర్ హైదరాబాద్ నుంచి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులు, దేశీ%–%విదేశీ ప్రముఖ ఔషధ పరిశ్రమల్లో, పరిశోధనా సంస్థలు మరియు విద్యాసంస్థల్లో సేవలందిస్తూ సంస్థ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో పెంచుతున్నారని ఆయన తెలిపారు. 2025 సంవత్సరంలో 205 పరిశోధనా వ్యాసాలు ప్రతిష్ఠాత్మక జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయని, 28 దాఖలు చేసిన పేటెంట్లలో 07 మంజూరయ్యాయని, అలాగే అధ్యాపకులు ఒకే విద్యా సంవత్సరంలో రూ.7.38 కోట్ల పరిశోధన గ్రాంట్లు సాధించారని వెల్లడించారు. ఇది సంస్థ చరిత్రలోనే అత్యధికమని చెప్పారు. ఈ సందర్భంగా ఔషధ విభాగం, భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.డా. మురళి రామచంద్ర విద్యార్థులను అభినందిస్తూ, ఆరోగ్య రంగంలో రోగి కేంద్రిత విధానం, అందుబాటు ధరలు, ఇంకా తీరని రోగుల అవసరాలు మరియు నాణ్యత ఆధారిత పరిశోధనపై దృష్టి పెట్టాలని సూచించారు. కృత్రిమ మేధస్సు , కొత్త సాంకేతికతల స్వీకరణ, నిరంతర నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ–విశ్వవిద్యాలయ సహకారం, నియంత్రణ అవగాహన మరియు అంతరశాఖల సహకారం అవసరమని చెప్పారు. వైఫల్యాన్ని విజయానికి మెట్టుగా తీసుకొని, 'వికసిత్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలకు యువత సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ దుర్గ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగంలో విద్య యొక్క మూల్యాలపై దృష్టి సారిస్తూ సత్యం, జ్ఞానం మరియు ఆరోగ్యం వ్యక్తిగత మరియు జాతీయ అభివృద్ధికి కీలక స్తంభాలని తెలిపారు. ఉపాధ్యాయుడు బోధించిన తర్వాత ఆయన ముఖంలో కనిపించే తృప్తియే నిజమైన ఆనంద సూచిక అని వ్యాఖ్యానించారు. స్వామి వివేకానందుడు%–%గురు భక్తి మరియు శ్రీరామకృష్ణ పరమహంస%–%శిష్యులపై గర్వం ఉదాహరణలతో ఉపాధ్యాయ%–%విద్యార్థి సంబంధం పవిత్రతను వివరించారు. అజ్ఞానం అపార్థాలకు కారణమవుతుందని, జ్ఞానమే దీర్ఘకాలిక పరిష్కారాలను ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.స్నాతకోత్సవ%శీ% సందర్భంగా మొత్తం 222 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. వీరిలో 28 మంది పీహెచ్.డి. పరిశోధకులు కాగా, ఎం.ఎస్. (ఫార్మా.),ఎం.టెక్. (ఫార్మా.) మరియు ఎం.బి.ఏ. (ఫార్మా.) కార్యక్రమాలకు చెందిన 194 మంది విద్యార్థులు ఉన్నారు. ఉత్తమ విద్యా ప్రదర్శనకు గుర్తింపుగా వివిధ విభాగాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేయబడ్డాయి. గోల్డ్ మెడల్ పొందిన విద్యార్థులు వీరే, ప్రియ వర్షిణి కె (మెడిసినల్ కెమిస్ట్రీ), నివ్‌డుంగే రోహిత్ సంతోష్ (ఫార్మాస్యూటికల్ అనాలిసిస్), పై సోనాల్ సంతోష్ మరియు సయ్యద్ అలీ అబ్రార్ (ఫార్మకాలజీ , టాక్సికాలజీ),దిషా సాంఖ్యాశ్రీ (రెగ్యులేటరీ టాక్సికాలజీల), సహానే ప్రజక్తా విశ్వనాథ్ (ఫార్మాస్యూటిక్స్), మహమ్మద్ నిజాం వి.పీ. మరియు సౌందర్య ఎం. (రెగ్యులేటరీ అఫైర్స్), హర్షిత ఆర్. (ఫార్మాకోఇన్ఫర్మాటిక్స్), మధుమిత పి. (నేచురల్ ప్రోడక్ట్స్),లడ్డిపీర్ల మనస గౌడ్(బయోఫార్మాస్యూటికల్స్), బసీమ సి. ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ప్రాసెస్ కెమిస్ట్రీ), మహాలే యోగేశ్ మహాదు (మెడికల్ డివైసెస్),బాకి మహిమ రెడ్డి (ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్).స్నాతకోత్సవ%శీ% ముగింపులో డా. శైలేంద్ర సరాఫ్ పట్టభద్రులకు ప్రేరణాత్మక ఉపదేశం (ఎగ్జార్టేషన్) అందించి, వారి వృత్తి జీవితంలో ఉత్తమత, ఆవిష్కరణలు మరియు నైతిక విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అనంతరం సంస్థ, అన్ని పట్టభద్రులను మరియు గోల్డ్ మెడల్ విజేతలను వారి విశిష్ట విద్యా విజయాలకుగాను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారు భారతదేశంలోనే కాక విదేశాల్లో కూడా విద్య, పరిశ్రమ, పరిశోధన మరియు ఆరోగ్య రంగాల్లో ముఖ్యమైన సేవలు అందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఉత్సాహభరిత వాతావరణంలో దీక్షాంత సమారోహం ముగిసింది.

## గోపికా గీతం (తిరుప్పావై)

### ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### పాశురం - 6



పుళ్ళుం శిలంబిన కాణ్ పుళ్ళరైయన్ కోయిలిల్  
వెళ్ళై విళిశంగిన్ పేరరవం కేట్టిలైయో ?  
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పేయ్ ములై నంజుండు  
కళ్ళచ్చగడం కలక్కళియ క్కాలోచ్చి  
వెళ్ళత్తరవిల్ తుయిలమరంద విత్తినై  
ఉళ్ళత్తుక్కొండు మునివర్గళుం యోగిగళుం  
మెళ్ళవెళుందు అరియెన్ద పేరరవం  
ఉళ్ళం పుగుందు కుళిరందేలో రెమ్బావాయ్.

వివరణ: తొలి మేల్కొలుపు – హరినామ ఘోష

ఇప్పటివరకు ఐదు పాశురాలలో వ్రత నియమాలను, ఫలాలను వివరించిన ఆండాళ్ తల్లి, ఈ పాశురం నుండి పది పాశురాల వరకు నిద్రపోతున్న ఒక్కొక్క గొల్లభామలను మేల్కొలిపే ఘట్టాన్ని ప్రారంభిస్తున్నారు. ఇది గొల్లభామలను నిద్రలేపడం మాత్రమే కాదు, అజ్ఞానంలో ఉన్న జీవుడిని జ్ఞానోదయం వైపు నడిపించే ప్రయత్నం."ఓ అమాయకపు పిల్లదానా! ఇంకా నిద్రపోతున్నావా? తెల్లవారింది అనడానికి గుర్తులు నీకు కనిపించడం లేదా?" అని ఆండాళ్ ప్రశ్నిస్తూ ఈ పాశురంలో కొన్ని విశేషాలను వివరిస్తున్నారు.

**1. పక్షుల కలరవం – శంఖ నాదం:** పక్షులన్నీ తమ గూళ్ళ నుండి లేచి ఆహారం కోసం వెళుతూ కిలకిలారావాలు (శిలంబిన) చేస్తున్నాయి. పక్షులకు రాజైన గరుత్మంతునికి స్వామి అయిన ఆ శ్రీమన్నారాయణుని ఆలయంలో... తెల్లని శంఖం యొక్క మంగళ ధ్వని (పేరరవం) గంభీరంగా వినిపిస్తోంది. ఆ పిలుపు నీ చెవిన పడటం లేదా?

**2. బాల కృష్ణుని లీలలు:**మనం ఎవరిని చూడటానికి వెళ్తున్నామో తెలుసా? **పూతన సంహారం:** రాక్షసి అయిన పూతన చన్నులలోని విషాన్ని పాలుగా మార్చుకొని తాగి, ఆమె ప్రాణాలను హరించినవాడు.

**శకటాసుర భంజనం**: బండి రూపంలో వచ్చి చంపాలని చూసిన శకటాసురుని, తన చిన్ని పాదంతో ఒక్క తన్ను తన్ని నాశనం చేసినవాడు.

**3. జగత్కారణుడు – హరినామ స్మరణ:** పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపై యోగనిద్రలో ఉన్నవాడు, సమస్త సృష్టికి మూల విత్తనం (విత్తినై) అయిన ఆ పరమాత్మను...మునులు, యోగులు తమ హృదయాల్లో బంధించి, నిద్రలేవగానే ఆ స్వామిని కదిలించకుండా మెల్లగా లేచి "హరి! హరి!" అని ఉచ్చరిస్తున్నారు.

ఆ "హరి" అనే శబ్దం ఒక గొప్ప ఘోషలా మారి, మన హృదయాలలో ప్రవేశించి, తాపాన్ని పోగొట్టి మనసును చల్లబరుస్తోంది (ఉళ్ళం పుగుందు కుళిరందే).

**సారాంశం – పిలుపు** "ఓ గొల్లభామ! మునులు, యోగులు చేసే ఆ హరినామ సంకీర్తన వినిపించడం లేదా? అది వింటే ఎంతటి కఠినమైన మనసైనా ఆనందంతో చల్లబడుతుంది. అటువంటి పవిత్రమైన వేళలో ఇంకా నిద్రపోవడం తగదు. లే! మనమందరం కలిసి ఆ మాయావిని దర్శించుకుందాం."

ఈ పాశురం మనకు ఉదయాన్నే భగవన్నామ స్మరణతో దినచర్యను ప్రారంభించాలని, అది మనసుకు ప్రశాంతతను ఇస్తుందని బోధిస్తుంది.

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## భూగోళంలో మనం అన్న ఉండాలి - ప్లాస్టిక్ అన్న ఉండాలి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ డిసెంబర్ 20 (వార్తా ప్రభ)**:వ్యర్థాలను సరైన ఆలోచన, కార్యాచరణతో విలువైన వనరులుగా మార్చడం ద్వారా సర్క్యులర్ ఎకానమీతో ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణం పరంగా బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.డిసెంబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా నందిగామ మునిసిపాలిటీ పరిధిలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. స్థానిక ప్రజాప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్లాస్టిక్ ముప్పును మనం గ్రహించి అరికట్టకపోతే భూగోళంను ప్లాస్టిక్ ఆక్రమిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేసే ఉద్దేశంతో ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల పర్యావరణంలో అవకాశాలు–సర్క్యులర్ ఎకానమీ ఇతివృత్తంతో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీకి బాటలు వేయొచ్చని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా వస్తున్న ఫలితాలు ఇందుకు ఉదాహరణలు అని తెలిపారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రకృతి వ్యవసాయం, జల వనరుల సంరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వడం, ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండటం తదితరాల వల్ల భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని బహుమతిగా అందించేందుకు వీలవుతుందన్నారు. 33 శాతం హరిత విస్తీర్ణం ఉండాలని, అయితే జిల్లాలో ఇది 25 శాతం ఉండాలని, ఇందుకోసం గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మునిసిపల్ కమిషనర్ లోవరాజు, మెప్మా పీడీ మురళి, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి రాము,స్థానిక ప్రజలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**గుడివాడ,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. 21వ తేదీ ఆదివారం పోలియో డే సందర్భంగా.. పట్టణంలో నిర్వహించిన పోలియో వ్యాక్సినేషన్ అవగాహన ర్యాలీను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఏజికె స్కూల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్, నెహ్రూ చౌక్ మీదుగా న్యూ మున్సిపల్ కార్యాలయ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో.. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో వ్యాక్సినేషన్ వేయించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణంలో అర్బన్ బూత్ యాక్టివేషన్ బూతులు ఏర్పాటు చేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాక్సినేషన్ విజయవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆర్డీవో బాలసుబ్రమణ్యం చెప్పారు. పోలియోపై నిరంతర విజయం పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోలియో డే కార్యక్రమాలను మనందరం కలిసి విజయవంతం చేద్దామని కమిషనర్ ఎస్. మనోహర్ పేర్కొన్నారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారులతో పాటుగా, కూటమి శ్రేణులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి.. చిన్నారులందరికీ పోలియో వ్యాక్సినేషన్ అందేలా కృషి చేయాలన్నారు. ర్యాలీలో తాసిల్దార్ కుమార్, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కార్పొరేషన్ డైరెక్టర్లు గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు లు ప్రభుత్వ వైద్యులు శ్వేత, సురేష్, టీడీపీ నాయకులు బొంబాయి శీను, కంచర్ల సుధాకర్, నాగరాజు ఇమ్మానుయేలు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ముందుకు సాగితే ఇలాంటి మంచి పనులు ఎన్నో చేయవచ్చు..

- కుదరవల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీకృష్ణ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

మొదటి కార్యక్రమంగా కమ్యూనిటీ హాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన యాదవ సంఘ పెద్దలు..





**గుడివాడ,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** నందివాడ మండలం కుదరవల్లి దాతల సహకారం రూ.10 లక్షల నిధులతో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ కమ్యూనిటీ హాల్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు.. గ్రామ మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ అనంతరం మొదటి కార్యక్రమంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దైవ సేవకులు, కూటమి నాయకులతో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము.. విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. నాయకత్వ లక్షణాలతో పదిమందిని కలుపుకొని ముందుకు సాగితే.. మంచి పనులు చేయవచ్చన్నారు. కుదరవల్లి గ్రామస్తులు నిరూపించారన్నారు. మొదటి కార్యక్రమంగా కమ్యూనిటీ హాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కెల్లా సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అల్లాడ చంద్రమౌళి, నాయకులు గుళ్లల మోజెస్, నక్క శీను, రాధాకృష్ణ ,సీతయ్య, యేసుపాదం, సాయి, గంగరాజు, తోట వెంకటేశ్వరరావు, బుసన బోయిన జగన్నాథరావు, మీగడ ప్రేమ్ కుమార్, నేరుసు నాగరాజు, లోకేష్, నేరుసు కాశీ, లోయ విజయ్, జనసేన నాయకులు కొలుసు రాజా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

## బివిపి గుడివాడ శాఖ అధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం..

**గుడివాడ,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** వివేకానంద స్వామి మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఆదిత్య డిగ్రీ కాలేజీ నందు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ తరపున వ్యక్తిత్వ వికాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్నార్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ కెవి సురేంద్ర రెడ్డి, ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రవీంద్ర బాబు, పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక లు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి విద్యార్థి కూడా స్వామి వివేకానంద సూక్తులను వారి యొక్క బాటను ఆదర్శంగా తీసుకుని మంచి మార్గంలో ఎదగాలని కొనియాడారు. నేటి విద్యార్థి దశలో ఎలా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు ప్రాజెక్ట్ కో కన్వీనర్ పినపాల చంద్రశేఖర్, ఆర్‌విఆర్ ప్రసాద్, స్వామి రామ్మోహన్ రావు, జ్ఞాన్ చంద్ జైన్, ఘంటా చైతన్య మరియు కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఏకెటిపి గర్ల్స్ హైస్కూల్‌లో.. :** ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ జీవనాన్ని కాపాడుకోవాలని యోగ మిత్ర కెడివిఎన్



శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏకెటిపి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులకు బివిపి గుడివాడ శాఖ అధ్వర్యలో వ్యక్తిత్వ వికాసపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వాసం, పట్టుదల ఆహారం, ఆరోగ్యం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎకెటిపి హెచ్‌ఎం ప్రమీలరాణి, గుడివాడ శాఖ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, ప్రాజెక్టు కో-కన్వీనర్ పి.చంద్రశేఖర్, టి.శ్రీనివాస్, జ్ఞాన్‌చంద్, జి.చైతన్య, రాధకృష్ణ, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల కుటుంబ సభ్యులను పరామర్శించిన మానవతా గుడివాడ శాఖ సభ్యులు..



**గుడివాడ,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** శనివారం పాటి మీద ఉన్న దుగ్గిరాల ప్రభాకర్ రావు ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఆయన చనిపోయిన సందర్భంలో కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి సానుభూతి వ్యక్తపరచడం జరిగినది. వారికి సద్గతి పొందాలని మానవతా మానవత స్వచ్ఛంద సంస్థ కుటుంబ సభ్యులు వచ్చి వారికి నివాళులర్పించి పరామర్శించి రావడం జరిగింది. సభ్యులు వారి గుణగణాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ వేణుగోపాలరావు ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ జయలక్ష్మి సెక్రటరీ పద్మజ జాయింట్ సెక్రటరీ చల్వాది వెంకట మోహన్ రావు గారికి సభ్యుడు సాయి రామ్మోహన్రావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించండి



**తిరువూరు,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు 21వ తారీకు ఆదివారం ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పోలియో చుక్కలు తల్లితండ్రులు తప్పనిసరిగా వేయించాలి పోలియో చుక్కలు వేయించడం ద్వారా చిన్నపిల్లల్లో పోలియో వ్యాధి నిర్మూలించవచ్చు భారత ప్రభుత్వం చిన్నపిల్లల్లో పోలియో వ్యాధి నిర్మూలనకు ఉచితంగా పోలియో మందు అందిస్తుంది తప్పనిసరిగా మన పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో వ్యాధి రాకుండా భావితలాలను కాపాడుదాం జయకృష్ణ హాస్పటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు ఎండి జనరల్ ఫిజీషియన్ తిరువూరు






# సంగమూడి జిల్లా పరిషత్ లో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం..

-సమావేశంలో ప్రసంగిస్తున్న రిసోర్స్ పర్సన్ సూర్య ప్రకాష్



**కృత్తివెన్ను,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగమూడి నందు శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 5గంటలవరకు నిర్వహించరు కాంప్లెక్స్ చైర్మన్ పి వి ఎస్ శేషసాయి అధ్యక్షతన జరిగిన సమావేశాలలో ఎం యి ఓ 2 ఎస్ కే డి వి ప్రసాదరావు ఆధ్వర్యంలో లో ఇంగ్లీష్ తెలుగు హిందీ లెక్కలు సైన్స్ సోషల్ సబ్జెక్టు ల రిసోర్స్ పర్సన్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు,పి.రాజేంద్ర కుమార్,రవిశంకర్,డి రాజ్యలక్ష్మి,పి సుబ్రహ్మణ్యేశ్వరరావు ల పర్యవేక్షణలో జరిగింది. ఈ సమావేశం నందు సమీక్ష మరియు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించడం జరిగింది.ఈ కాంప్లెక్స్ సమావేశం లో 180 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్





**మచిలీపట్నం,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** సత్య హాస్పిటల్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంను గౌరవ కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి గోపి ప్రారంభించారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపును న్యాయమూ ర్తులు, న్యాయవాదులు , జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టె ంట్ తదితర కోర్టు సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సత్య హాస్పిటల్ డాక్టర్ సత్య ఫణింద్ర మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వారిలో బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ (ఎముకుల పట్టుత్వం) ఎముకలలో కాల్షియం ,ఖనిజ పదార్థాలను కొలిచి, ఆస్టియోపోరోసిస్‌ను తనిఖీ చేశామన్నారు. ముఖ్యంగా కోర్టు సిబ్బంది కు వెన్నెముక, తుంటి మణికట్టులో ఎముక నష్టాన్ని పరీక్షించి తగిన మందులను సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ రామకృష్ణయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు ,రేవతి థియేటర్ ప్రొప్రైటర్ పుప్పాల మణిశేఖర్ ,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురాం - 5



మాయనై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తురైవనై
ఆయర్ కులత్తినిల్ తోన్రుమ్ మణి విళక్కై
త్తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద దామోదరనై
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్ తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క
పోయపిళ్ళైయుమ్ పుగుదరువా నిన్రనవుమ్
తీయినిల్ తూశాగుం శెప్పేలో రెమ్బావాయ్.

వివరణ: కృష్ణతత్త్వం – పాప విమోచనం

ఉత్తర మధురకు నాయకుడు, అద్భుతమైన గుణాలు కలిగిన వాడు, యమునా నదీ తీరాన విహరించే వాడు అయిన ఆ శ్రీకృష్ణుడు... యాదవ కులంలో ఉద్భవించి ఆ కులానికి ఒక మాణిక్య దీపంలా ప్రకాశించాడు. తల్లి యశోదమ్మ గర్భానికి వన్నె తెచ్చి, ఆమె ప్రేమ పాశానికి కట్టుబడిన 'దామోదరుడు' (నడుముకు తాడు కట్టబడినవాడు) అయ్యాడు.

ఈ పాశురంలో ఆండాళ్ తల్లి భగవంతుని ఎలా ఆరాధించాలో, దాని వల్ల కలిగే ఫలితమేమిటో అద్భుతంగా వివరించారు:

**1. త్రికరణ శుద్ధిగా ఆరాధన:** మనం ఆ పరమాత్మను చేరాలంటే బాహ్య శుద్ధే కాదు, అంతరంగిక శుద్ధి కూడా ముఖ్యం.

శుద్ధమైన మనసుతో (తూయోమాయ్): ఎటువంటి ఇతర కోరికలు లేకుండా, కల్మషం లేని మనసుతో ఆయనను సమీపించాలి.

కాయేన (శరీరంతో): పవిత్రమైన, తాజా పుష్పాలను ఆయన పాదాలపై చల్లి నమస్కరించాలి.

వాచా (నోటితో): ఆ భగవంతుని కల్యాణ గుణాలను మనసారా గానం చేయాలి.

మనసా (మనసుతో): ఆయన దివ్య మంగళ రూపాన్ని ఎల్లప్పుడూ ధ్యానించాలి.

**2. పాప విముక్తి (ఫలశృతి):** మనం పైన చెప్పిన విధంగా భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఏమి జరుగుతుంది? మనకు తెలియకుండా గత జన్మలలో చేసిన పాపాలు (సంచితం – పోయ పిళ్ళై), ఇకపై ప్రమాదవశాత్తు చేయబోయే పాపాలు (ఆగామి – పుగు తరువాన్)... అన్నీ కూడా "అగ్నిలో పడిన దూది ఏ విధంగా కాలి బూడిద అవుతుందో" (తీయినిల్ తూశాగుం), అదే విధంగా భగవన్నామ స్మరణ అనే అగ్నిలో కాలి భస్మమైపోతాయి.

ఉపదేశం – దివ్య పిలుపు

ఓ గోపికలారా! ఆ దామోదరుని గుణగానం మన ఆత్మను శుద్ధి చేసి, ముక్తి మార్గం వైపు నడిపిస్తుంది.

ఈ వ్రతం మనలోని అహంకారాన్ని, చెడు గుణాలను తొలగించి, దివ్యమైన శాంతిని ప్రసాదిస్తుంది.

పాప విముక్తి కేవలం ఆయన పాదారవిందాలను స్మరించటం ద్వారానే సుసాధ్యం.

కావున, రండి! మనమందరం ఆ గోపాలుని సన్నిధికి చేరి, మనసా వాచా కర్మణా ఆయనను అర్చించి, మన పాపాలను పోగొట్టుకొని, ఆయన అనుగ్రహాన్ని పొందుదాం.

"ఆ స్వామి నామస్మరణే మనకు రక్ష... ఆ దామోదరుని లీలే మనకు శరణు."

**//ఆండాళ్ తిరువడిగలే శరణం//**

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# లయన్స్ రైతు అవగాహన సదస్సు కు సర్వం సిద్ధం




**విస్సన్నపేట,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ లయన్ జువ్వా అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లయన్ ఎస్ వి ఎన్ నివృత రావు గౌరవ అతిథులుగా లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు లయన్ సిజెడబ్ల్యూకే బాబు వీరితోపాటు శాస్త్రవేత్తలు మామిడి పరిశోధనా కేంద్రం నూజివీడు ప్రిన్సిపాల్ డాక్టర్ బి కనకమహాలక్ష్మి, హార్టికల్చర్ ఆయిల్ ఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ కే రామచంద్రుడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మొక్కజొన్న వరి శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవి కిషోర్ వ్యవసాయ శాఖ ఏడి కే శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

-సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి





**కాకినాడ,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** పర్యావరణాన్ని కాపాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి అన్నారు. స్వచ్ఛతా దివస్ సందర్భంగా కాకినాడ జీజీహెచ్ లో పర్యావరణ స్వచ్ఛత ప్రజారోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ఒక్క రోజు కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి రోజువారీ బాధ్యత పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులు,ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛతా దివస్ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టరు అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సిఎస్ ఆర్ఎంవో డా.కోమల , డిసిఎస్ ఆర్ఎంవో డా.మేహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 కల్పన తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహావిష్కరణ



**కాకినాడ, డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి నిలువెత్తు విగ్రహాన్ని ఆదివారం కాకినాడలోని మూడు లైట్లు జంక్షన్లో ఉన్న కొళాయి చెరువు ప్రాంగణంలో ఆవిష్కరించనున్నారు. ఈ శనివారం సాయంత్రం కార్యక్రమానికి సంబంధించి విగ్రహ ప్రాంగణంలో బీజేపీ నేతలు వివరాలను వెల్లడించారు. కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి సర్పవరం సెంటర్ నుంచి బస్సులో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వచ్చి నూకాలమ్మ గుడి దగ్గర నుండి విజయోత్సవ ర్యాలీగా విగ్రహం ఉన్న ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. అక్కడ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ విగ్రహాన్ని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన కాళ్ళను పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సత్య కుమార్ తదితర పార్టీ నేతలు ప్రసందిస్తారని బిక్కిన చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, వేటుకూరి సూర్యనారాయణ రాజు, తుమ్మల పద్మజ, పైడా కృష్ణమోహన్, కుండల సాయికుమార్, యార్లగడ్డ రామకుమార్, గోడి సత్యవతి, గోడి వెంకట్, చోడిశెట్టి రమేష్ బాబు, దాట్ల కృష్ణ వర్మ,, ముత్తా నవీన్, అలిపిరాల శ్రీనివాస్, కర్రి పాపారావు, కొక్కిలిగడ్డ గంగరాజు, గౌతు చిన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు బహుకరణ



**అమలాపురం,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి ఏడాది విద్యార్థులకు రోటరీ క్లబ్, ఆకొండి ట్రస్టు అమలాపురం వారు సంయుక్తంగా 11 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు బహుకరించారని ప్రిన్సిపాల్ డా. వి. నరసింహస్వామి తెలిపారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ వరదా మల్లేశ్వరరావు, అధ్యక్షులు ఆర్డీఎస్ ప్రసాద్, సెక్రెటరీ ఆకొండి పవన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణశ్రీ, డా బాలస్వామి,డా.ఆశిష్ బాబు,శైలజ, త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మరియు ఆకొండి ట్రస్టు అమలాపురం వారికి ప్రిన్సిపాల్ నరసింహస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు గన్నవరం విద్యార్థులు



**గన్నవరం,డిసెంబర్ 20 (వార్తాప్రభ) :** ఈ నెల 20,21 తేదీలలో కర్నూల్ నందు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల జూనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపికైనారు.గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన యం. సాయి సత్య చిన్మయి, వి. యస్. సెయింట్ జాన్స్ పాఠశాల కు చెందిన కే జన్నీ ప్రజక్త, కేసరపల్లి వి కే ఆర్ కళాశాలకు చెందిన ఏ. రెహాన్, శారదా జూనియర్ కళాశాల (విజయవాడ) కు చెందిన డి. నాగ ప్రియూష గన్నవరం హైస్కూల్ ప్లస్ బాలికల కళాశాలకు చెందిన టి. రేవతి,ఇ. సాహితి, యల్. సుమతి, యం. యేసు కుమారి, టి. సాయి హర్షిత, ఏ. సంజన, జి. ప్రవీణ లు విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి కృష్ణా జిల్లానుండి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా జూడో సంఘం సంయుక్త కార్యదర్శి డి.యన్ రాజు తెలిపారు.

